# గానకళ
సంగీత మాసపత్రిక

#30-1-29, రంగయ్యనాయుడు వీధి, కాకినాడ - 533 001, సెల్: 9441488721

సహాయ సంపాదకులు
**శ్రీ వాసా గోపీనాథరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్
**శ్రీ కె.వి.బ్రహ్మానందం,**
విజయవాడ, విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల
**శ్రీ మండలీక సీతారాఘవరావు,** చెన్నై
**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి,** కాకినాడ

గానకళ సంచికలను
ganakala.in website
ద్వారా పొందవచ్చును.

**సంపుటి - 59** **ఫిబ్రవరి - 2022** **సంచిక - 9**

**సంపాదకవర్గం :**
శ్రీ ఆకెళ్ల మల్లికార్జునశర్మ
శ్రీ మల్లాది సూరిబాబు
శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి
శ్రీ నేమాని సోమయాజులు
శ్రీ తాతపూడి వెంకట సుబ్బరాయ శాస్త్రి
డా॥ శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి
డా॥ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం
డా॥ ఎమ్. పురుషోత్తమాచార్య
శ్రీ కె.ఎస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి
శ్రీ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్
శ్రీ విష్ణుభట్ల శ్రీరామ చంద్రమూర్తి
విజయనగరం కుమారి డి.వర్ధని
శ్రీమతి మల్లాప్రగడ జోగులాంబ
డా॥ ఆర్. మాధురి దేవి
శ్రీమతి బురిడి అనూరాధ పరుశురాం
శ్రీ ఎమ్.వి.సింహాచల శాస్త్రి భాగవతార్
శ్రీ ఇ.వి.కృష్ణమాచార్యులు

**సారధ్య సంఘం :**
శ్రీ ఎం.ఎస్.శ్రీనివాస్
శ్రీ ఎన్.వి. రమణ
శ్రీ బి. మారుతీ రఘురామ్
శ్రీ ఎమ్.అచ్యుత రామయ్య
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి నూలి వెంకట లక్ష్మిదేవి, M.A.,M.A.,M.A.
శ్రీమతి వై. రమాప్రభ, ,M.A., (Music)
శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి, M.A.,M.A.,M.A. (Music)
శ్రీమతి పి.రమాదేవి, హనుమకొండ
శ్రీమతి ప్రభల రాజేశ్వరి
శ్రీమతి ఎ. భారతీదేవి, గుంటూరు
శ్రీమతి ఎమ్.వై.శేషురాణి, గుంటూరు
కుమారి మండపాక నాగలక్ష్మి

పేజిలలో ఈ సంచికలో...

2. సుస్వర సంగీత నిధి.. సుమధుర గాన వినోది శ్రీ రామ్నాడ్ కృష్ణన్ - శ్రీ మల్లాది సూరిబాబు
6. విద్యార్జనే ధ్యేయంగా పద్మశ్రీ శ్రీ అన్నవరపు రామస్వామి - శ్రీ మోదుమూడి సుధాకర్
8. పద్మశ్రీ శ్రీమతి దండమూడి సుమతీ రామ్మోహనరావు గారితో ముఖాముఖి / ఇష్టాగోష్టి - శ్రీ కె. సద్గురు చరణ్
12. శ్రీ పట్రాయని స్వగతం - చింతాసక్తి ఒక పరిశీలన - శ్రీ వి.యస్.ఆర్. సోమయాజులు
14. నేమాని అంతరంగం - శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి
21. అపరవాల్మీకి శ్రీ త్యాగరాజు - శ్రీ కొణికి సత్యనారాయణరావు
20. మ్యూజిక్ థెరపి - శ్రీ సి.ఎన్. గణేశ్వరరావు ఉతార్కర్

## ముఖచిత్రం

1. సంగీత విద్వాన్, సంగీత సభా కార్యదర్శి శ్రీ కొణికి సత్యనారాయణ రావు గారికి గానకళ నివాళులర్పిస్తున్నది.

2. పద్మశ్రీ అవార్డులందుకొన్న శ్రీ అన్నవరపు రామస్వామి, శ్రీమతి దండమూడి సుమతీ రామ్మోహనరావు గారలకు గానకళా లోకం అభినందనలు అందిస్తున్నది.

3. విజయనగరం ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ నందు సత్కారం పొందిన జలతరంగ విద్వాంసులు శ్రీ నేమాని సోమయాజులు.

Email : ganakalamagazine@yahoo.co.in కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.

# సుస్వర సంగీత నిధి.. సుమధుర గాన వినోది శ్రీ రామ్నాడ్ కృష్ణన్

– మల్లాది సూరిబాబు



నూజీవీడులో ఫణిభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి అనే ఓ సీనియర్ వైణికుడుండేవాడు.

పదిమంది సంగీత రసజ్ఞులను చేరదీసి ఒక చిన్న సంగీత సభ ప్రారంభించి నిర్వహిస్తూ విజయవాడలో సంగీత సభల కొచ్చే పెద్ద విద్వాంసులతో ముందే మాట్లాడుకొని, సంగీత కచేరీలు వారి గ్రామంలో ఏర్పాటు చేస్తూ, ఊళ్లో వున్న వారికి సంగీతాభిరుచి కలిగించే ప్రయత్నం చేస్తూండేవాడు. ఇంటింటికీ తిరిగేవాడు.

నిజంగా సంగీతం వినాలనుకునే వారు క్రమం తప్పక హాజరయ్యేవారు. మిగిలిన వారు ఆయనతో వున్న మొహమాటం కొద్దీ కచేరీలకు హాజరౌతూ కాసేపుండి వెళ్ళిపోతూండే వారు.

ఒకప్పుడు నూజీవీడు వీణల తయారీకి పెట్టింది పేరు. అక్కడ సంగీతాన్ని కూడా అలా వ్యాపింపజేయాలనేది ఆయన సంకల్పం.

ఓసారి విజయవాడ ఆకాశవాణి కేంద్రం వారు ఆయనలోని సంగీతాభిరుచిని గమనించి ఒక సంగీత సభను, అక్కడ స్థానికుల సమక్షంలోనే ఏర్పాటు చేశారు. దక్షిణాదిలో పేరున్న ఒక విద్వాంసురాల్ని పిలిచారు. ఆమె పేరు రీటా రాజన్. కచేరీ అద్భుతంగా జరిగింది. ఆమెతో ఆమె భర్త కూడా వచ్చారు. మద్రాసు తిరుగు ప్రయాణం టికెట్టు ఖాయమవ్వలేదు. అత్యవసర కోటాలో ప్రయత్నం చేయమని వోలేటివారు రాజన్‌తో నన్ను డివిజనల్ ఆఫీసుకు పంపారు.

తెలిసిన వారిని ప్రాధేయపడి అడిగితే టిక్కెట్లు ఖాయమయ్యాయి. దానికి నాతో కూడా వున్న రాజన్ ఎంతో స్థిమిత పడి మాట్లాడుతూ.

'వోలేటి గారితో ఎన్నాళ్ళుగా మీకు పరిచయం? ఏయే కీర్తనలు నేర్చుకున్నారు?' అనడగడం మొదలుపెట్టాడు. 'సంగీతమంటే ఇష్టమేమో' అనుకున్నాను మనసులో.

'దర్బారు రాగంలో నారద గురుస్వామి' అనే కీర్తన నేర్చుకుంటున్నానని చెప్పానంటే. 'ఓహో! చాలా అద్భుతమైన కీర్తనండి' అని వెంటనే ఆ కీర్తన పాడేశాడు. ఆశ్చర్యపోయాను. 'మీరింత బాగా పాడతారని తెలియదే? చాలా బాగా పాడుతున్నారు. ఎక్కడ నేర్చుకున్నారు?" అన్నాను.

'మా ఆవిడే నా గురువు' అని ఎంతో సగర్వంగా చెప్పేసరికి నిర్ఘాంతపోయాను.

దక్షిణాదిలో సంగీతం పెరగటానికి కారణాలు ఎవరినీ అడగక్కరలేదు. ఈ ఉదాహరణ చాలు. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడైన రామ్నాడ్ కృష్ణన్ శిష్యురాలే ఆ రీటా రాజన్.

'రామ్నాడ్ కృష్ణన్ గురువుగా లభించటం నా సుకృతం. శ్రుతి శుద్ధమైన గానం ఒకటే కాదు. సుస్వరంతో నిండిన నిండైన గాత్రం ఆయనది. 'గుంపులో గోవిందా' మాదిరిగా కాదు. శిష్యులందరినీ కలిపి కూర్చోబెట్టి బృందగానంలా పాడించటం కాదు. విడివిడిగా కీర్తనలు నేర్పుతూ ప్రతి కీర్తనలోని విశేషాన్ని ఓపికతో విపులీకరించి చెప్పే ఆయన సంగీత శిక్షణ నాకో పెద్ద వరం' అన్నారు రీటా రాజన్.

విద్వాంసులందరూ అధ్యాపకులు కాదు. అధ్యాపకులంతా విద్వాంసులు కానవసరం లేదు. నాద విద్యామర్మాలు తెలిసిన గురువులే నిజమైన సంగీత సద్గురువులు. అటువంటి వారు

అరుదుగా వుంటారు.

కర్ణాటక సంగీత రంగంలో తనదైన ఒక శైలిని సొంతం చేసుకున్న రామనాథపురం కృష్ణన్ తక్కువ కాలమే జీవించి పాడవలసినదంతా పాడేసి వెళ్ళిన గాన గంధర్వుడు. 'లయ బ్రహ్మ' అని సంగీతజ్ఞులనుకునే మాట.

కర్ణాటక సంగీతంలో అప్పటికప్పుడు సృష్టించే అంశాలు మూడు. అందులో ఒకటి రాగాలాపన. మాటలనునెఅవు చేసి పాడటం, స్వరాలను అల్లుకుంటూ రాగభావంతో పాడగలగటం. యివన్నీ కేవలం విద్వాంసుడి ప్రతిభను చాటేవే.

ఈ మూడు అంశాలపై పూర్తిగా నియంత్రణ కలిగి రక్తిగా పాడే విద్వాంసులు అరుదుగా ఉంటారు.

చక్కని మనోధర్మంతో, సుస్వరంతో మాటలను నాదమయం చేస్తూ, రసికులను ఆనంద పరచగలిగే కృష్ణన్ లాంటి విద్వాంసులు చాలా అరుదుగా ఉంటారు.

'నేను మనోధర్మంతో పాడవలసినప్పుడు ఆయన గానాన్ని గుర్తుకు తెచ్చుకుంటూంటాను. ఆయనే నాకు స్ఫూర్తి' అంటారు ప్రఖ్యాత సినీ, గజల్ గాయక చక్రవర్తి హరిహరన్.

హరిహరన్ తల్లి మంచి గాయని, బృంద ముక్త సంగీత సంప్రదాయానికి చెందిన విద్వాంసురాలు. ఆమె పేరు అలివేణుమణి.

పరమేశ్వరుడు ఈ లోకంలోని ప్రాణులకు అనుగ్రహించిన వెల కట్టలేని వస్తువు నాదం.

బ్రహ్మానంద స్వరూపాన్ని కొంత వరకూ చూపించగల వస్తువేదైనా వుందంటే; అది ఒక్క నాదమే. సంగీతమంటే రుచి లేని వారెవ్వరూ వుండరు. ఆబాల గోపాలాన్నీ వశం చేసుకోగల విద్య సంగీత విద్య. చెప్పాలంటే, ఇది మన జాతి సంస్కృతిలో ఒక ప్రధాన భాగం. తెచ్చుకోవలసిన బయట వస్తువు కాదు. విడవలేని లోపలి గుణం.

పెళ్ళి పాటలతో ఒకప్పుడు ఇళ్ళల్లో జరిగే శుభకార్యాల్లో విధిగా సంగీతం వినేవారు.

చిత్రలేఖనం, కవిత్వం, శిల్పచాతుర్యం మొదలైన వాటిని ఆశ్రయించుకున్న వారి దారి వేరు.

వారు తృప్తిపడే వరకూ ఆ విద్యలో ఉత్తమ స్థితికి వెళ్ళేవరకూ ఆలోచించగల అవకాశం ఎక్కువగా ఉంటుంది. భావ ప్రభావం తగ్గి, దేహశక్తి లేనప్పుడు విశ్రాంతి తీసుకుంటాడు. తాను చేసిన కళాఖండాలు తానే వెళ్ళి ప్రదర్శించనక్కరలేదు. సర్వాంగ సుందరంగా ఒక వస్తువును తయారుచేసే వారకూ ఒకరికి చూపించవలసిన అవసరమూ వుండదు. అంతేకాదు నిర్బంధంగా తానే తిరగనక్కర్లేదు.

సంగీతం అలాకాదు. అప్పటికప్పుడు చూపించి మెప్పు పొందవలసిన గారడీ విద్య. ఆ క్షణంలో రాగాన్ని సృష్టించాలి. అప్పటికప్పుడు స్వరం పాడాలి. అదివరకే వల్లించుకున్న వర్ణాలు, కీర్తనలు మొదలైనవన్నీ ముడి వస్తువులే.

అపూర్వమైన రస భావాలు సృష్టించడంలో నేర్పున్న గాయకులే గుర్తించబడి గౌరవింపబడుతూంటారు.

సంగీతం అంటే ఇష్టపడే వారందరికీ అన్నీ బుర్రకెక్కవు. సహృదయమనే మాటకు రెండర్థాలు. ఒకటి, సహృదయ మంటపం, రెండోది పాటలో వన్నె, వాసన, నాదం మొదలైన వస్తు గుణాలను అర్థం చేసుకుంటూ ఆనందించగల సహృదయత కలిగి ఉండటం. సాధారణంగా ఈ లక్షణాలు అందరికీ వుండవు. కొందరే నాదానుభూతిలోని సౌఖ్యాన్ని వాంఛిస్తారు. దేనికైనా రంగు,రుచి వాసన, అన్నీ ఒకటే. కానీ నలుపు కంటే 'నీలి వన్నె బాగుంటుందనీ, ఉల్లి కంటె 'మల్లె' వాసన యోగ్యమనీ, కాంచనం కంటే కంచు నాదం శ్రావ్యంగా ఉంటుందని తెలిస్తే అది మంచి సంస్కారానికి లక్షణం.

గాయకుడిలా శ్రోతలు పాడలేకపోయినా, పాటలోని రసభావాలను అర్థం చేసుకోగలిగితే చాలు. ఇద్దరూ ధన్యులే. యిదే సహృదయమనే శబ్దానికి అర్థం. దీనికే మన పెద్దవాళ్ళు 'వాసనా పరిపక్వ బుద్ధి' అని పేరు పెట్టారు.

కొన్ని దశాబ్దాల క్రితం మద్రాసులో సంగీత రసికుడైన ఒక

చెట్టియారు తన కూతురు చెవులు కుట్టించే సందర్భంలో ఆ రోజుల్లోనే వేలాది రూపాయలు ఖర్చు చేసి సంగీత కచేరీ ఏర్పాటు చేసి, వింటూ పరవశించిపోయేవాడని మా గురువుగారోసారి చెప్పారు.

మనవాళ్ళు దీని 'పిచ్చి' అంటారు గానీ నిజానికి లలిత కళలన్నీ ఈ పిచ్చి కారణంగానే అభివృద్ధి చెందాయనేది నిజం. ఈ పిచ్చియే కవి సార్వభౌముడైన శ్రీనాథుడికి ముత్యాల పందిట్లో కనాభిషేకం చేయించింది. ఈ పిచ్చియే హర్షవర్ధనుణ్ణి బాణుడు లాంటి మహాకవులను ప్రోత్సహించేలా చేసింది. లేకపోతే అష్టదిగ్గజాలెక్కడ? వారి మహా కావ్యాలెక్కడ? పిచ్చికి ఆ వైభవం ఒక పరాకాష్ట. పాశ్చాత్య దేశాల్లో చిత్రకారులు, శిల్పులూ, కవులు, గాయకుల పేరున స్మారక మందిరాలు ఏర్పాటు చేసేలా చేయించింది కూడా ఇదే పిచ్చి.

మీకు తెలుసు. మహా మహులైన చిత్రకారుల చిత్రాలు ఎంతెంత ఖరీదు పెట్టి కొంటారో. దీన్ని 'పిచ్చి' అనుకుంటాం. కానే కాదు. ప్రపంచంలోని 7 వింతల్లో మన తాజ్‌మహల్ ఒకటి. సంగీతం విషయంలో దక్షిణాదివారు ఆంధ్రులే.

ఎన్నో కోట్లు ఖర్చు చేసి, వేలాది కూలీల చేత ఓ 'గోరీ' (సమాధి)ని కట్టించిన షాజహాన్ చక్రవర్తిది. అనురాగంతో నిండిన పిచ్చి కాకపోతే, ఆయన్ని తలుచుకుంటామా? అలాగే మనిషికి పాట మీద అనురక్తీ, వినాలనే ఆశ, రెండూ సహజంగానే పుట్టే లక్షణాలు. సంగీతానికి జీవభాష తెలుగు. ఇళ్ళల్లో ఏ భాష మాట్లాడుకున్నా సంగీతానికొచ్చేసరికి దాక్షిణాత్యులంతా ఆంధ్రులే.

దక్షిణాది విద్వాంసుల సంగీతానికీ తెలుగు భాషకూ వున్న ఈదగ్గర సంబంధమే వారి పట్ల గౌరవాన్ని పెంచి పెద్దది చేసింది. త్యాగరాజు తెలుగు వాడే కానీ ఆయనను పెంచి పెద్ద చేసినవి కృష్ణా గోదావరులు కావు. కావేరీ నీరు. ఆహార విహారాలతో ఏర్పడే సంస్కారాలు వేరుగా ఉంటాయి. దీనికి మరో ఉదాహరణ మన నారాయణ తీర్థులు, క్షేత్రయ్య.

తెలుగు గడ్డ మీద పుట్టిన క్షేత్రయ్య కూడా వెళ్ళి అక్కడే తాగాడు. ఆ నీళ్ళే తాగాడు. శ్యామశాస్త్రి సాక్షాత్తూ కంచి కామాక్షమ్మకు దత్తు. ఆయన్ని ఆస్థానానికి పిలిపించుకుని ఆయన పాట విన్నవారు మలయాళం వారు, మైసూరు వారూను.

దక్షిణాదిలో పుట్టి పెరిగి, త్యాగయ్యను తమ వాడిగా చేసుకుని ఆయన కీర్తనలు కడుపునిండా పాడుకుంటూ ఓ మంచి సంప్రదాయాన్ని నిలబెట్టిన విద్వాంసులూ, వారి గానం ఎవరికి ఆదర్శమైందో చెప్పేందుకే, ఈ ఉపోద్ఘాతం.

ఒకప్పుడు జి.ఎన్.బాలసుబ్రహ్మణ్యం, సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్, అలత్తూర్ సోదరులు... వంటి మహా విద్వాంసులు తమ అనితరసాధ్యమైన గానంతో రసిక జన హృదయాలను ఆనంద పరవశులను చేస్తూ అంతర్జాతీయంగా సంప్రదాయ సంగీత స్థాయిని పెంచారు. ఎందరో శిష్యుల్ని తయారు చేశారు. అటువంటి వారిలో ముఖ్యుడు రామ్నాడ్ కృష్ణన్. విద్వాంసులకే విద్వాంసుడై పేరు తెచ్చుకోవడానికి పెద్ద చరిత్రే ఉంది.

సోదరులు రాఘవన్, ఈశ్వరన్‌ల వయోలిన్, మృదంగాలలో నిష్ణాతులై కృష్ణన్ పాటకు సహకారమందిస్తుండేవారు.

'సంగీతం' సంగీతం కోసమే అని భావించే విద్వాంసులలో నిజాయితీ కనిపిస్తుంది. నిర్దుష్టమైన సాధనా బలం కనిపిస్తుందనటానికి సాక్ష్యం రామ్నాడ్ కృష్ణన్.

మనస్సు అంతర్ముఖమైనప్పుడే శుద్ధమైన నాదానుభూతికి మార్గం దొరుకుతుంది.

త్యాగయ్య చెప్పినట్లు 'వేకువ జామున వెలయుచు తంబుర చేకొని, శుద్ధమైన మనస్సుతో సుస్వర లోలుడైన గాయకుడి ఆనందాన్ని, అనుభూతుల్ని మాటల్లో వర్ణించలేం.

అలాటి శ్రుతిశుద్ధమైన గానానికి చిక్కనైన సంప్రదాయ సంగీతానికి సాక్షి కృష్ణన్ గానం.

కొందరు విద్వాంసుల వల్లకొన్ని కీర్తనలు, కొన్ని కీర్తనల వల్ల విద్వాంసులు ప్రసిద్ధమౌతారు. శహన, కీరవాణి, కన్నడ, బేగడ, మాయామాళవ గౌళ వంటి రాగాలను గానం చేయటంలో రామ్నాడ్ కృష్ణన్‌ను ప్రముఖంగా చెప్తారు. క్షీరసాగర

శయన, నగుమోము గనలేని, నను పాలింప నడిచి వచ్చితివో, ఎవరని నిర్ణయించితిరా... వంటి త్యాగరాజ కీర్తనలన్నీ లోకవిదిత మవ్వటానికి ప్రధాన కారణం ఆ కీర్తనలు ప్రఖ్యాత విద్వాంసులు పాడి, గ్రామఫోన్ రికార్డులుగా ప్రచారం చేయటం వల్ల, కర్ణాటక సంగీతంలో ప్రసిద్ధమైన శంకరాభరణం, తోడి, కాంభోజి, కల్యాణి, కీరవాణి, ఖరహరప్రియ, భైరవి వంటి ప్రధానమైన రాగాలను అనుష్ఠానం చేసి సాధనతో స్వాధీనం చేసుకున్న విద్వాంసులున్నారు. కొందరికి కొన్ని రాగాలు స్వంతమై పోయాయి. కొన్ని రాగాలు ఆరోహణ, అవరోహణకే పరిమితమై విస్తృతంగా పాడే అవకాశాన్నివ్వవు. కొన్ని రాగాలు కొందరికి పూర్తిగా వశమై పోయి, ఆ రాగం ఆ విద్వాంసుడు మాత్రమే పాడాలనేలా ఉంటాయి. కొన్ని రాగాలు పాడటంలో రామ్నాడ్ కృష్ణన్ అటువంటి ప్రసిద్ధుడు.

అఖండ మనోధర్మానికి ప్రతీకగా చెప్పుకునే “వీణ విద్యాధరి” వీణ ధనమ్మాళ్ వీణా వాద్య ప్రభావం రామ్నాడ్ కృష్ణన్‌పై వుండటంతో ఆయన పాటకు వన్నె హెచ్చించందటారు. ఆ కుటుంబంతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్న కృష్ణన్, ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగాడు. దక్షిణాదిలో ధనమ్మాళ్ సంగీతానికి ఓ ప్రత్యేక స్థానం ఇచ్చి గౌరవిస్తారు.

ధనమ్మాళ్ మనవరాళ్ళైన బృంద, ముక్తలతో ఏర్పడిన సంగీతానుబంధం కృష్ణన్ గానానికి సొగసునిచ్చింది. విద్వాంసులకే విద్వాంసునిగా నిలిపింది. పూర్ణ షడ్జం, బేగడ, కన్నడ వంటి క్లిష్టమైన రాగాలు పాడటంలో ఆయన చూపే ప్రజ్ఞ అనన్య సామాన్యం, అసాధారణమని సంగీతజ్ఞులు భావిస్తారు. దీనికి ప్రధాన కారణం ఒక్క సాధన మాత్రమే కాదు – ఆయనకు లభించిన సంగీత వాతావరణమే.

1967 సంవత్సరంలో కృష్ణన్ అమెరికాలోని వెస్లియన్ యూనివర్శిటీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా కొన్నాళ్ళుండి అక్కడ కొంతమంది సంగీత విద్యార్థులను తయారుచేసి భారతదేశానికి వచ్చేశారు.

సంగీత విలువలను గ్రహించగలిగే రసజ్ఞులు మెచ్చేలా పాడాలని నిరంతరం భావించే రామ్నాడ్ కష్ణన్ గానం ఈ వేళ ఎందరో విద్వాంసులకూ సంగీత విద్యార్థులకూ ఆదర్శప్రాయమై నిలిచిందనటంలో సందేహం లేదు.

సునాదం నిండిన గాత్రం, శుద్ధమైన సంప్రదాయం, భావంతో కూడిన పాట, రామ్నాడ్ కృష్ణన్ స్థాయిని పెంచాయి.

ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసులు లాల్‌గుడి జయరామన్, ఎం.ఎస్. గోపాలకృష్ణన్, టి.చౌడయ్య, టి.వీరరాఘవన్, ఉమయాల్పురం శివరామన్, ప్రొఫెసర్ టి.శంకరన్, పాల్ఘాట్ మణి అయ్యర్, పళని సుబ్రహ్మణ్య పిళ్ళై లాంటి విద్వాంసులెందరో రామ్నాడ్ కృష్ణన్‌కు సహకరించగా జరిగిన సంగీత కచేరీలు సంగీత రసికుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయాయి.




**కళాసాగరం, సికింద్రాబాద్ లో శ్రీ నేమాని సోమయాజులు ‘ జలతరంగ ’ కార్యక్రమం**

సుధాతరంగం-28

# విద్యార్జనే ధ్యేయంగా శ్రీ అన్నవరపు రామస్వామి

– మోదుమూడి సుధాకర్

చాలా కాలం క్రితం ఒక ఆసక్తికర సంఘటన జరిగింది.... బెజవాడలో మా గురువుగారు శ్రీ అన్నవరపు రామస్వామిగారు (ప్రస్తుతం వారి వయసు 91 సంవత్సరాలు), నేను, కనకదుర్గ గుడిలో కచేరీ ముగించుకొని, ఆటోలో తిరిగి వస్తున్నాము. వన్ టౌన్ పంజా సెంటర్లో ఉన్న పురాతనమైన ఆంజనేయస్వామి గుడి సమీపానికి రాగానే ఆటోని ఒక్క క్షణం ఆపించారు గురువుగారు. ఒక్కసారి ఆ స్వామికి నమస్కరించుకున్నారు. ఆ సమయంలో వారి కళ్ళు చెమర్చడం నేను గమనించాను.

ఆశ్చర్యంతో చూస్తున్న నాకు, ఆ గుడి బయట ఉన్న వీధి కొళాయిని చూపిస్తూ, తన చిన్ననాటి అనుభవాలు వివరించారు గురువుగారు.

ఆరోజుల్లో గురుకులాలు ఎలా ఉండేవో, విద్యలు నేర్చుకోవాలంటే ఎలాంటి కష్టాలు పడవలసి వచ్చేదో ఆయన వివరిస్తుంటే, విన్న నా కళ్లూ చెమర్చాయి.

పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి గురుకులంలో వైలిన్ నేర్చుకోవటానికి, సోమవరప్పాడు గ్రామం నుండి బెజవాడ వచ్చిన మా గురువుగారికి వారాలు కూడా పంతులుగారే ఏర్పాటు చేశారు. ఆ రోజుల్లో పొరుగు ఊళ్ళనుండి వచ్చే పేద విద్యార్థులకు కొందరు వదాన్యులు తమ ఇంట భోజనం పెట్టేవారు. వారంలో ఏడు రోజులూ ఏడుగురి ఇళ్ళల్లో ఆ విధంగా భోజనం కోసం ఏర్పాటు ఉండేది. ఆ విద్యార్థుల్ని 'వారాలబ్బాయి' లని పిలిచేవారు.

తమ గురువుగారి ఇంట్లో ఒక గదిలో ఉండటం... పొద్దున్నే సంగీత పాఠం,మధ్యాహ్నం దాకా సాధన, ఆ తర్వాత భోజనం కోసం వారాల వారింటికి నడిచి ప్రయాణం.. తిరిగి వచ్చాక మళ్ళీ సాధన.. ఇదీ మా గురువుగారి దైనందిన కార్యక్రమం.

రోజుకు ఒకరింట్లో వారం (భోజనం ఏర్పాటు) ఉండేది.

అయితే... రోజుల తరబడి భోజనం లేకుండా గడిపిన సందర్భాలనేకం...


గురువుగారు, మిట్టమధ్యాహ్నం, మండుటెండలో, మంచి ఆకలితో వన్ టౌన్ దాక ఒకరింటికి వారానికై నాలుగు కిలోమీటర్లు నడచి వెళ్తే, ఆ ఇంటివారు ఊరిలో లేకపోవడంతో ఇంటికి తాళం వేసి ఉండేది. ఉసూరుమంటూ వెనక్కి తిరిగి వస్తూ...నీరసంతో కళ్ళు తిరుగుతుంటే.. ఆకలికి తట్టుకోలేక.. పంజా సెంటర్లోని ఆంజనేయస్వామి గుడి దాకా వచ్చాక, గుడి బయట ఉన్న వీధి కుళాయిలో కడుపునిండా మంచి నీళ్ళు తాగి, ఓపిక తెచ్చుకుని, తిరిగి గాంధీనగరంలోని తమ గురువుగారింటికి చేరేవారు.

తమ గురువుగారు, 'భోజనం చేశావా?..' అని అడిగితే 'చేశాన'ని అబద్ధం చెప్పేవారు. అయితే, బిడ్డ ఆకలి తల్లికి తెలుస్తుందని నానుడి. 'అపర అన్నపూర్ణ' వంటి వారి గురుపత్ని వెంకటరమణమ్మ గారు

(పంతులుగారి భార్య) విషయం గ్రహించి, కోప్పడి, 'భోజనం చేయలేదని నీ ముఖమే చెబుతోంది...! పద ... ఇప్పటికే ఆలస్యం అయింది... కాళ్ళు కడుక్కొని భోజనానికి కూర్చోమని' ఆదేశించేవారు. అలా ఎన్నోమార్లు విద్యార్థులకు కడుపునిండా అన్నంపెట్టి, పరమానందం పొందేవారు, అమ్మలాంటి గురుపత్ని. పంతులుగారి ఇంట అలా వచ్చిన విద్యార్థుల కోసం ఎప్పుడూ భోజనం సిద్ధంగా ఉండేది.

ఆవిధంగా విద్యాదానం, అన్నదానం చేసి, శిష్యులను కన్నబిడ్డల్లాగా సాకారు కనుకనే, పంతుగారి శిష్యులు ఆ దంపతులను దైవసమానులుగా ఆరాధించారు, అదే బాటను తామూ నడచారు.

ఏ విశ్వ విద్యాలయాలు చేయలేని పనిని పంతులుగారు తమ గురుకులం ద్వారా చేసి చూపారు. ఈనాడు తెలుగునాట ఉన్న ఎంతోమంది సంగీత విద్వాంసులు వారి శిష్య, ప్రశిష్య కోటిలోనివారే!....



# శ్రీమతి దండమూడి సుమతీ రామ్మోహనరావు గారితో ముఖాముఖి/ ఇష్టాగోష్ఠి

**– సద్గురు చరణ్**

పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీమతి దండమూడి సుమతీ రామ్మోహనరావుగారితో ముఖాముఖి/ ఇష్టాగోష్ఠి



1. 'పద్మశ్రీ పురస్కారం వచ్చిన సందర్భంలో మీ అనుభూతిని తెలియజెయ్యండి.

ఈ అవార్డు వచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఎంతోమంది మహానుభావులు ఈ అవార్డు దక్కకుండానే స్వర్గస్థులయ్యేరు. వారి కంటే నేనదృష్టవంతురాలిని. ఎవరి రికమెండేషన్ లేకుండా నాకు ఈ అవార్డు లభించింది. అందుకు మరీ సంతోషంగా ఉంది.

2. ఈ రోజు మీరు ఈ అవార్డు తీసుకునే స్థాయికి రావడానికి ముఖ్యమైన కారకులెవరు?

మాది చాలా పెద్ద కుటుంబం. మేం మొత్తం ఐదుగురు మగపిల్లలు, తొమ్మిది మంది ఆడపిల్లలు – మొత్తం 14 మంది సంతానం. అయినా ఎన్నో కష్టనష్టాల కోర్చి నాకు విద్య చెప్పించిన మా తండ్రిగారు శ్రీనిడుమోలు రాఘవయ్యగారు, పరిపూర్ణమైన మనస్సుతో, ఎంతో సంప్రదాయబద్ధంగా నాకు విద్య నేర్పిన మా గురుదేవులు శ్రీ దండమూడి రామ్మోహనరావుగారు – వీరిద్దరూ ముఖ్యంగా నేనీ రోజు ఈ స్థితిలో ఉండడానికి కారకులు. వారిద్దరికీ నేను జీవితాంతం ఋణపడి ఉంటాను.

**3. మీ విద్యాభ్యాసం గురించి రెండు మాటలు చెప్పండి?**

**జ.** మా నాన్నగారు శ్రీ నిడుమోలు రాఘవయ్యగారు మృదంగం, ఘటం, కంజీరా, నా చిన్నతనంలో డోలు కూడా వాయించేవారు. నా ప్రథమ గురువు మా నాన్నగారే. కానీ నాకు మృదంగం మీద పెద్దగా ఇష్టం ఉండేది కాదు. డాన్స్ అంటే నాకు చాలా ఇష్టం. 1959లో మా నాన్నగారికి విజయవాడలోని ప్రభుత్వం సంగీత నృత్య కళాశాలలో ఉద్యోగం రావడంతో మా స్వస్థలమైన ఏలూరు నుంచి విజయవాడ వచ్చాం. అప్పటికీ నాకు డాన్స్ అంటేనే ఇష్టం. మా నాన్నగారు రాధాకృష్ణరాజు గారి దగ్గర మృదంగం నేర్పిస్తానంటే వినకుండా డాన్స్ క్లాస్ లో చేరాను. తర్వాత ఒకసారి హనమంతరాయ గ్రంథాలయంలో బాలమురళీకృష్ణగారి కచేరీ జరిగింది. దండమూడి రామ్మోహనరావుగారు మృదంగం దానికి. మా నాన్నగారితో పాటు నేను కూడా వెళ్ళాను. శ్రోతలంతా గాత్రం వింటూ మంత్రముగ్ధులై పోయారు. కానీ నా దృష్టంతా మృదంగం మీదే ఉండిపోయింది. ఆరోజు నా అనుభూతిని మాటల్లో వర్ణించలేను. ఎలాగైనా మృదంగం నేర్చుకోవాలనే,



అది కూడా ఆయన దగ్గరే నేర్చుకోవాలనే తీవ్రమైన కోరిక నాకారోజు కలిగింది. ఇంటికి రాగానే ఆ విషయమే మా నాన్నగారితో చెప్పేను. అంత గొప్ప విద్వాంసుని దగ్గరికి ఈ పరిస్థితిలో ఎలా వెళ్ళగలవని మా నాన్నగారు నన్ను కాలేజీలోనే సర్టిఫికెట్ కోర్స్ 2 వ సంవత్సరంలో అనుకుంటా – చేర్పించేరు. ఓ రెండు మూడేళ్ళు మహాదేవు రాధాకృష్ణంరాజు గారి దగ్గర నేర్చుకుని సర్టిఫికెట్ పరీక్ష పాసయ్యాను. కానీ ఆ తర్వాత నేను రామ్మోహనరావు గారి దగ్గరే నేర్చుకుంటానని పట్టుబట్టేను. చేసేదిలేక ఒకరోజు మా నాన్నగారు నన్ను తీసుకుని రామ్మోహనరావుగారి దగ్గరికి వెళ్ళారు. అప్పటికి నాకు దాదాపు 17 ఏళ్ళు. వాళ్ళింటికి వెళ్ళేక ఏదైన కొద్దిగ వాయించమన్నారు. వాయించేక నన్ను బయట నుంచోమని మా నాన్నగారితో చెప్పేరు. "రాఘవయ్యగారూ, మీ అమ్మాయికి నేను పాఠం చెప్తాను. కానీ నావి కొన్ని కండిషన్లు. ఇకపైన ఈ అమ్మాయితో మీరు కచేరీలు వాయిపించకూడదు. మీరు పాఠం చెప్పకూడదు, ఇంకెవరి దగ్గర కూడా చెప్పించకూడదు. మీ అమ్మాయి చెయ్యి బాగుంది. కానీ దాన్ని సరియైన పద్ధతిలో పెట్టాలంటే ఇలా చెయ్యక తప్పదు??

నేను ఇందాక చెప్పేను కదా. మాది చాలా పెద్ద కుటుంబం. మేం 14మంది సంతానం ఒక పూట గడిస్తే రెండవపూట గడవడం కష్టంగాఉండేది. నేను అప్పటికే చిన్న చిన్న కచేరీలు వాయిస్తూ ఉండేదాన్ని. నేనేదైనా కచేరీ వాయించి ఏదో, పదో, పదిహేనే తెస్తే వేణ్ణీళ్ళకి చన్నీళ్ళు తోడులాగా ఏదో ఖర్చుకి ఉపయోగపడుతుంది. ఆ పరిస్థితిలో ఆ వచ్చే కొద్ది డబ్బులు కూడా పోతే అది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. కానీ మా నాన్నగారు విద్యమీద గౌరవంతో, నా భవిష్యత్తు కోసం ఈ కష్టాలన్నీంటికీ సిద్ధపడి 'అలాగే' అని ఒప్పుకున్నారు. ఆరోజు వారు చేసిన త్యాగమే. ఈ రోజు నన్నీ స్థితిలో నిలబెట్టింది. ఇవన్నీ రాయడానికి వీలుపడని అంశాలు.

**4. మీరు 14 మంది సంతానం కదా? అందులో మీకు మాత్రమే ఈ విద్య చెప్పించాలని మీ నాన్నగారికెలా అనిపించి ంది? సాధారణంగా మగపిల్లలకే లయవాద్యాలు చెప్పిస్తారు కదా?**

జ.ఇది దైవ ఘటన. సంగీతజ్ఞానం బ్రహ్మ నుదుటన రాస్తే తప్పరాదు. నాకు ఆడ, మగ అన్న తేడా, లేదా ఇది ఆడవారి విద్య, ఇది మగవారి విద్య అని తేడా తెలియకముందే మా నాన్నగారు నాకు మృదంగం మొదలుపెట్టారు.



**5. ఇది పురుషాధిక్యత కలిగిన విద్య కదా, మగవాళ్ళతో సమానంగా వాయించగలిగే స్థితికి రావడానికి మీరు ఎదుర్కొన్న సవాళ్ళేమిటి?**

**జ.** మగవాళ్ళతో సమానంగా వాయించాలని నేనెప్పుడూ అనుకోలేదు. నన్ను నేను నిరూపించుకోవాలని అనుకున్నాను. దాని కోసమే సాధన చేశాను. నేనెప్పుడూ ఒకళ్ళతో పోటీ పెట్టుకోలేదు. కానీ ఆడదాన్నవడం వలన కొన్ని ఇబ్బందులనెదుర్కొన్న మాట నిజం. అప్పట్లో సంగీత కళాశాల గవర్నర్ పేటలో ఉండేది రామ్మోహనరావు గారిల్లు పటమట ఎన్.ఎస్.ఎమ్. పబ్లిక్‌స్కూల్ సందులో ఉండేది. రేడియో స్టేషన్ నుంచి ఇంటికొచ్చాక సాయంత్రం ఆరింటికి పాఠం చెప్పేవారు రామ్మోహనరావుగారు. కాలేజ్ నుంచి 5 కిలోమీటర్లు నడుచుకుని వెళ్ళేదాన్ని. బస్సులు తిరిగేవి కానీ పావలాపెట్టి టికెట్ కొనే స్థోమత మాకు లేదు. పాఠం అయ్యేటప్పటికి రాత్రి ఎనిమిదో తొమ్మిదో అయ్యేది. బందర్ రోడ్డు మీద ఇటూ అటూ ఒక షాపు కానీ, లైటు కానీ ఉండేదికాదు. ఆ చిమ్మచీకట్లో తిరిగి 5 కిలోమీటర్లు

ఆడపిల్లలని ఒక్కర్తినే నడుకుంటూ ఇంటికి వెళ్ళేదాన్ని. ఫోన్లు లేవు. విద్యమీద మా తల్లిదండ్రులకు, నాకు ఉన్న కమిట్‌మెంట్ వలన మాత్రమే నేను అలా నేర్చుకోగలిగాను. నిజంగా చాలా గొప్ప సాహసం. మీ కమిట్‌మెంట్ అందరికీ అనుసరణీయం.

**6. రోజు కెంతసేపు సాధన చేసేవారు?**

**జ.** రోజుకొక నాలుగైదు గంటలు సాధన చేసేదాన్ని. మా గురువుగారు రామ్మోహనరావుగారు దాటువరుసలనీ, జంటవరుసలనీ, పైకాలపు వరుసలనీ అనేక రకాలు చెప్పేవారు. ఇవన్నీ సాధన చేస్తే చెయ్యి స్వాధీనంలోకి వస్తుంది.




**7. విజయవాడ సంగీత నృత్య కళాశాలలోకి మీ ప్రవేశం ఎలా జరిగింది?**

**జ.** కళాశాలలోకి నా ప్రవేశం గురించి చెప్పేముందు సంగీత కళాశాల స్థాపన గురించి కొన్ని నిజాలను మీకు తెలియజెయ్యాలి. ఎస్.బి.పి.కె. పట్టాభిరామారావు గారనే ఒక సెంట్రల్ మినిస్టర్ ఉండేవారు. ఆయనకి బాలమురళి గారి పాటంటే వల్లమాలిన ప్రేమ. ఆయన్నెలాగైనా ఒక గొప్ప హోదాలో చూడాలని సెంట్రల్ గవర్నమెంట్‌తో ఎంతో పోరాడి బాలమురళిగారు ప్రిన్సిపాల్‌గా విజయవాడలో కళాశాల ఏర్పాటు చేయించారాయనే. అంతే తప్ప మరెవరో చెయ్యగలిగిన విషయం కాదు. సామాన్యుడు ఆవిధంగా 1960వ సంవత్సరంలో విజయవాడలోని సూర్యారావుపేటలోని ఒక అద్దె భవనంలో ప్రారంభమైంది.

అలా పుట్టిన నా మాతృ సంస్థలో 1960లో భరతనాట్యం స్టూడెంట్‌గా జాయిన్ అయ్యి, 1961లో మృదంగం స్టూడెంట్‌గా జాయిన్ అయ్యి, 1970 జూలై లో మా నాన్నగారు కాలం చేశాక ఆ ఉద్యోగంలో అదే సంవత్సరం ఆగస్టులో నేను భరతనాట్యంలో అసిస్టెంట్ లెక్చరర్‌గా చేరాను. 1990లో లెక్చరర్‌గా ప్రమోషన్ పొంది, 2008లో రిటైర్మెంట్‌కి ముందు ఒక రెండేళ్ళు ఎడిషనల్ ప్రిన్సిపాల్‌గా కూడా పనిచేశాను.

**8. మృదంగవాద్యంలో మీరు ఏ సాంప్రదాయానికి చెందిన వారు?**

**జ.** మృదంగ వాద్యంలో ప్రధానంగా రెండు సాంప్రదాయాలున్నాయి. అవి తంజావూరు పుదుక్కొట్టై బాణీలు. వీటిని రెండు సాంప్రదాయాలనే కన్నా ఒకే చెట్టుకున్న రెండు కొమ్మలని చెప్పుకోవాలి. మాది పుదుక్కొట్టై సాంప్రదాయం. పళని సుబ్రహ్మణ్యం పిళ్ళైగారు దీన్ని బాగా ప్రచారంలోకి తీసుకొచ్చారు. 5 తాళగతుల్లో ఖండగతిని విస్తారంగా ప్రచారంచేసి బయటికి తీసుకొచ్చిన మొట్టమొదటి వ్యక్తి. మృదంగం ఎడమలో గమకాన్ని కూడా ఎంతో అద్భుతంగా వాయించి ప్రచారంలోకి తీసుకొచ్చారాయన. అటువంటి పళని సుబ్రహ్మణ్యంగారి ప్రముఖ శిష్యులైన శ్రీ దండమూడి రామ్మోహనరావుగారు పుదుక్కొట్టై బాణీని ఆంధ్రదేశానికి తీసుకొచ్చి, తన మేధస్సుతో 'దండమూడి బాణీ' అనే కొత్త బాణీని సృష్టించుకున్నారు. ఈరోజు ఎంతోమంది ఈ బాణీనీ అనుసరిస్తున్నారు. ఈ సాంప్రదాయనికి చెందిన వారిలో 'పద్మశ్రీ' పొందిన మొదటి మహిళను నేను.

**9. యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి?**

**జ.** యువతకి నేనిచ్చే సందేశం 'సాధన'. ఇప్పుడు పిల్లలందరూ చాలా అద్భుతంగా వాయిస్తున్నారు. అయితే ఏదైనా ముక్తాయిని. సాధన చేస్తూ పోతే మొదటిసారి కంటే రెండవసారి బాగా వస్తుంది, కొత్త కొత్త ఆలోచనలు వస్తాయి. ఈ విద్యకి చచ్చేంత సాధన చెయ్యాలి. చచ్చే వరకు సాధన చెయ్యాలి.

**10. మీ దగ్గర మంచి శిష్యులెవరైనా తయారయ్యారా?**

జ. భగవంతుడు అందరికీ అన్ని అదృష్టాలు ఇవ్వడు. చాల మంది పిల్లలు వస్తూ ఉంటారు. కానీ మధ్యలోనే మానేస్తూ

ఉంటారు. మారోజుల్లో మాకు మృదంగమే జీవితం.కాని ఇప్పుడు పిల్లలకి చదువుకూడా అవసరం. ఉదయం 8 గం॥లకి వెళ్తే వస్తే సాయంత్రం 4 గంటలకి వస్తారు, తర్వాత ట్యూషన్ కొంత స్థాయి వచ్చేక ఇంజనీరింగో, మరేదో డిగ్రీ అనో

వెళ్ళిపోతారు. ఒక గురువుకి మంచి శిష్యుడు దొరకడం ఎలా అదృష్టమో, అలాగే ఒక శిష్యుడికి మంచి గురువు దొరకడం కూడా అంతే అదృష్టం.

**11.ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే సొసైటీలో ఏ రకమైన మార్పురావాలి? గవర్నమెంట్ ఏ రకమైన ప్రోత్సాహం ఇవ్వాలి?**

జ.ముఖ్యంగా తల్లిదండ్రుల ఆలోచనలో మార్పు రావాలి? 1955-56 ప్రాంతంలో పురుష వాద్యం అని కూడా చూడకుండా వన్నీ విద్యలో ప్రవేశపెట్టిన నా తల్లి దండ్రుల సాహసాన్ని ఏమనుకోవాలి? అప్పట్లో ఉద్యోగాలొస్తాయనే, ఇలాంటి అవార్డులొస్తాయనీ నేర్చుకోలేదు. కేవలం విద్యని విద్యకోసమే నేర్చుకున్నాం. అటువంటి సాహసం ఈరోజు ఎంతమంది తల్లిదండ్రులు చెయ్యగలరు? దీనికి మరో కారణం ఏంటంటే ఈ విద్య తిండి పెడుతుందన్న గ్యారంటీ లేదు.

12. అయితే, ఇలా తిండి పెట్టదనీ, ఉద్యోగాలు రావాలనే మానేసే వాళ్ళని తిరిగి ఈ విద్యలు నేర్చుకునేటట్టు చెయ్యాలంటే ప్రభుత్వాలు ఏం చెయ్యాలి?

జ. ప్రతి స్కూల్లో రోజుకి ఒక గంటపాటు కళలు బోధించాలి. పిల్లలు కనుక ఆ రుచి మరిగితే వాళ్ళింక కళలని వదలరు. నెపం పూర్తిగా ప్రభుత్వం మీదే నెట్టెయ్యకూడదు. ఒక విద్య నేర్చుకుంటే కలిగే ఆత్మానందాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలి. బెల్లం చుట్టూ చీమలు చేరినట్లు మన దగ్గర విద్య ఉంటే ఖచ్చితంగా మన దగ్గరకి అందరూ చేరుతారు. ఒకప్పుడు రాజులు, జమీందార్లు ఈ కళలని పోషించేవారు. ఇప్పుడు ప్రభుత్వమే పూనుకోవాలి.

**14. మీరు ఎన్నో వందల కచేరీలు వాయించారు కదా? అన్నిటిలో మీకు చాలా సంతోషం, తృప్తి కలిగించిన కచేరీ, సందర్భం ఏది?**

**జ.** నేను డి.కె.పట్టమ్మాళ్, చిత్తూరు సుబ్రహ్మణ్యం పిళ్ళై ఉప్పలపాటి అంకయ్యగారు, మహావాది వెంకటప్పయ్య శాస్త్రిగారు వంటి గత తరం విద్వాంసులకు, బాలమురళీకృష్ణ, బాంబే సిస్టర్స్, సిక్కిల్ సిస్టర్స్ వంటి తర్వాతి తరం విద్వాంసులకు, మాండొలిన్ శ్రీనివాస్, హైదరాబాద్ సిస్టర్స్, బ్రదర్స్ వంటి తర్వాతి తరం విద్వాంసులకు ఎందరికో సహకరించాను కానీ నేను మావారు శ్రీ దండమూడి రామ్మోహనరావు గారితో కలిసి నేను చేసిన కచేరీలు నాకు అన్నిటికన్నా తృప్తి కలిగించాయి.

**సద్గురు చరణ్ :**

ఎంతో సమయం ఓపికగా కూర్చుని చాలామంచి విషయాలు చెప్పారు. ధన్యవాదాలండీ నమస్కారం.

---

## ఆంధ్ర నాట్య కళాకారిణి డా॥ సువర్చలాదేవి కన్నుమూత

సుప్రసిద్ధ నాట్య కళాకారిణి, గురువు డా॥ కాశి సువర్చలాదేవి (53) 2.3.22 న గుండెపోటు హఠాత్తుగా మరణించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జన్మించిన సువర్చలాదేవి నృత్యంను మాస్టర్స్ డిగ్రీ, పిహెచ్‌డి పూర్తి చేసారు.తెలుగు విశ్వవిద్యాలయంలో ఆంధ్రనాట్య విభాగ అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ఆమె శిక్షణాలయాన్ని కూడా నిర్వహిస్తున్నారు. వారి మరణానికి గానకళ సంతాపాన్ని తెలియజేస్తున్నది.




# శ్రీ పట్రాయని "స్వగతం – చింతాసక్తి" ఒక పరిశీలన

సమీక్ష : వి.యస్.ఆర్. సోమయాజులు
సెల్ : 9441148158

సంగీతం, సాహిత్యం, విషయ పరిశీలనలో, నాటి తరం. వారసత్వ ప్రతినిధి – పట్రాయని సంగీతరావు (1920 నవంబరు 2వ తేదీ జననం – 2021 జూన్ 2న మరణం) సార్థక నామధేయుడు. సంగీత సాహిత్య శేష కీర్తుల సమలంకృతుడు అన్నది వారి జ్ఞాన సంపదకు గౌరవం. అసలుపేరు నరసింహమూర్తి అయితే తాత నరసింహశాస్త్రి, తండ్రి సీతారామశాస్త్రుల సంగీత విద్యను 8వ ఏటనే అందిపుచ్చుకోవడం వలన సంగీతరావనే నామాంకితం సుప్రసిద్ధమైందన్నది సత్యం. ప్రాథమిక విద్య నుంచి విజయనగరం – సాలూరు – బొబ్బిలి ఉత్సవాల నుంచి ప్రారంభమైన విద్వత్ ప్రదర్శన అప్రతి హతంగా సాగించి, సారించిన మేధోశీలి, నిగర్వి పట్రాయని సంగీతరావు. యిక సంగీత రావుగారి రచనలు, స్వర పరిచిన బాణీలు – గానగంధర్వుడు ఘంటసాల వారి తోనూ, వెంపటి చినసత్యంగారి తోనూ గల మైత్రీ బంధం విలక్షణమైనది, విశిష్టమైనవి. శతవర్షజీవన సంగీత విద్వన్మణి సంగీతరావు గారి భక్తి – రక్తి , తత్వ వివేచనలు – ఆయనను స్వరకర్తగా, హార్మోనియం వీణలపై అసమాన సాధకునిగా, అనితర సాధ్యునిగా నిలిపాయి. మీదు మిక్కిలి సంగీతరావు – రసప్లావితమైన సంగీతాన్ని, శ్రుతిలయల రసజ్ఞతల్ని, హిందూస్తానీ, కర్ణాటక సంప్రదాయాల సమన్వయంతో మేటి అనిపించుకున్నవారు. రెండు సంప్రదాయాల్ని, స్వర రాగ తాళాదుల విషయ పరమార్థం, అవగతం – అవగాహన – తులనాత్మక అధ్యయనం బహుముఖ ప్రతిభాన్వితునిగా మల్చుకున్నారు.

ఒక రకంగా మారుతున్న జీవన విధానం, దేశకాల మానవ పరిస్థితుల ప్రాబల్యం, సాంఘిక వ్యవస్థలు– కళా సంగీత పోషణలో విభిన్నత, పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఆకళింపు చేసుకున్నారు.

పట్రాయని వారి అభిప్రాయం ప్రకారం, ఎవరెంత ఆధునిక సంగీత ఒరవడికి ఆకర్షితులైనా సరే "భారతీయ శాస్త్రీయ సంగీతవిద్య సజీవ శక్తి, రాగ భావాల అస్తిగతత్వం, నాదాత్మకమైనది–హృదయ దఘ్నమైన గాఢానుభూతి నిస్తుంది" అన్న సూత్రీకరణం – సాంస్కృతిక సమ్మేళన



స్ఫూర్తిదాయకం. యిటీవల సంగీతరావుగారి సమగ్ర జీవన విధానాలు – అనుభవాలు – బాల్యం–కథలు – గాథలు వంటి అంశాలతో వెలువడిన "స్వగతం–చింతాసక్తి" గ్రంథం సమగ్ర విశ్లేషణను పరిశీలిస్తే సంగీత రావు అనే కళారాధకుడు, కథకుడు, వ్యాసకర్త, గతించిన ఆదర్శాల విలువలను సమాజానికి అందించే ప్రయత్న పథికునిగా తన కలం – కాలంలోని సంఘటనల్ని మరో తరానికి అందించారన్నది అధి వాస్తవం. సంగీతరావు గారి తాత్విక చింతనలో "కళ ప్రయోజనం జగద్ధితం/ ఆత్మోద్ధరణం / కళోపాసనే భగవదారాధనం" గా బోధ పడ్తాయి. ఈ సందర్భంగా త్యాగరాజస్వామి వారి సిద్ధి స్వరూపాన్ని అక్షరీకరించినట్లు "హరిగుణ మణులగు స్వరములు గళమున శోభిల్ల, తెలివితో చెలిమితో కరుణగల్గి జగ మెల్లను సుధాదృష్టిని చూపే" అంటూన్న ఎందరో మహానుభావులు అందరికీ వందనం అంటూ మూడు భాగాలుగా తన గ్రంథంలో వివరించిన తీరు విషయ గ్రాహ్యతలు వెలకట్టలేనివి – ఎన్న తగినవని చెప్పవచ్చును.

అందుకే ఆయనకు 1953లోనే భారతీ తీర్థ సంస్థ అందించిన 'ఆంధ్రసంగీత భూషణ' బిరుదు నుంచి 'కలైమామణి', సమైక్యభారత్ జీవన సాఫల్య పురస్కారం వంటివే కాక వందల సంఖ్యలోనే దేశ, విదేశాలలో బహుమ తులందుకున్నారు.

స్వగతం అనగానే ఆయన జీవితకాలంలో ప్రముఖులైన పట్రాయని వెంకటనరసింహశాస్త్రి నుంచి –కటకం అప్పలనర్సయ్య గారి వరకూ వారి జీవన విశేషణాలు 20 వ్యాసాల్లో తెల్పారు. దీంట్లో శ్రీ మదాజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు, వీణరమణయ్య, ఆకొండి నారాయణ శాస్త్రి వారి గురించిన వివరణలు తరానికి విలక్షణమైనవి. యింక రెండవ భాగం 13 వ్యాసాలలో ఆంధ్రప్రభ ప్రచురిత వ్యాస పరంపరలో అమరగాయకుడు ఘంటసాల, జాన్ హిగ్గిన్స్, ఈమని శంకరశాస్త్రి, ద్వారం వారి గురించి, గాన రససిద్ధులైన ఓలేటి, నేదునూరిల ప్రస్తావనలు వారి సంగీత ప్రతిభ – ప్రభల్ని వెలుగులోకి తీసుకుని వచ్చారు.

ఇక కథల విషయంలో "జగతిలో జన శ్రుతులు, నాగానంద పేరుతో (64–66) అలాగే క్షేత్రయ్య, చారిత్రక పురుషులు తాన్‌సేన్, వెంపటి, యస్వీ భుజంగ రాయశర్మ లాంటి వారి గురించి సోదహరణ వివరణలు స్వాను భావాల్ని విశ్లేషణలిచ్చారు.

సుమారు 15కు పైగా ప్రత్యేక సంచికల వ్యాసాలు ఆంగ్లంలోనూ అనువదింపబడటం విశేషం. మల్లాది వారిచే కితాంబందుకున్న కథలు, దేవులపల్లి – చలం– కొడవగంటి వారితో గడిపిన సాహిత్య సాన్నిహిత్యాల సమగ్రసారంగా ఈ గ్రంథాన్ని ముద్రించడం ముదావహం.

ముఖ్యంగా రాగ – నృత్యరీతులపై సాధికారిక అభిప్రాయం ఒక పరిశోధనకు ఆలంబనై నిల్చిందన్నది అక్షరసత్యం.

అట్టహాసంలో పట్రాయని వారి చిత్రం, చింతాసక్తి పై ప్రముఖ విశ్లేషకులు డా॥పప్పు వేణుగోపాలరావు, వి.ఎ.కె. రంగారావు గార్ల అభిప్రాయాలు వన్నె తెచ్చాయి.

మొత్తానికి పట్రాయని బహుముఖీనతలు, అభివ్యక్తుల స్వగతాల చింతాసక్తులు అన్నీ సాహిత్య ప్రియుల్ని పఠనాసకుల్ని చేస్తాయి.

**పేజీలు 500** **వెల : రూ. 500/–**

**ప్రతులకు :** **పట్రాయని వేణుగోపాలకృష్ణ**

**23/9, ప్లాట్ 106, బ్రహ్మపుత్ర స్ట్రీట్,**

**పళనియప్పానగర్, చెన్నై – 600087.**

**online లో amazon.in**

**logili.com**

**telugu books.com**

నుండి పొందవచ్చును.

# నేమాని అంతరంగం

ప్రముఖ సీనియర్ మృదంగ విద్వాంసులు శ్రీ నేమాని సోమయాజులు గారి సంగీత ప్రయాణం 50వ మైలు రాయి దాటిన సందర్భంగా గానకళ సహాయ సంపాదకులు – సంగీత ప్రియులు – విశ్లేషకులు శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి వారితో అనుభవాల సారాన్ని పంచుకొన్నారు. సంగీతప్రియులు కోసం 'గానకళ' అందిస్తున్నది.

ప్రశ్న 6 : విశాఖపట్నం నుండి మీ సంగీతయాత్ర ఎలా మలుపు తిరిగింది ? ఆ వివరాలు కొంచెం తెలుపండి.

విశాఖపట్నంలో సామవేదం కోటేశ్వరరావు గారని ఒక హరికథా విద్వాంసులు రామాయణం సీరియల్ హరికథకు మృదంగం వాద్యానికి రమ్మంటే వెళ్లాను. జగన్నాథస్వామి కోవెలలో. అక్కడివాళ్లు మీరు బాగా వాయిస్తున్నారు, తరువాత కథలకి కూడా మీరే వాయించండి అంటూంటే అల్లా 12 రామాయణాలకి వాయిస్తూ ఇక్కడే ఉండిపోయాను. అంతలోకి మా అన్నయ్యకి ఉద్యోగం రావడంతో శ్రీకాకుళం నుంచి కాపురం విశాఖపట్నం మార్చేశాము. విశాఖపట్నంలో స్థిరపడదానికి వెళు న్నానని గురువుగారి అనుమతి తీసుకున్నాను. అంగీకరించారు. ముళ్లపూడి శ్రీరామమూర్తిగారిని కలుస్తూండమని చెప్పారు. ఈ హరికథ బాణీలో పడిపోతే మన వాద్యంలో తేడా వచ్చేస్తుందనిపించింది దూరం ఆలోచిస్తే. మన గమ్యం కచేరీల ద్వారా పైకి రావాలన్నది కదా అనిపించింది. హరికథలకి వాయించడం తగ్గించేశాను. ఎందుకంటే ప్రక్కవాద్యాలు వాయించేవారు నాట్యసంగీతానికి, హరికథలకి సహకరించడం మొదలుపెడితే ఇంక అలా పేరు పడిపోతారు. కచేరీలకు పిలిచేటప్పుడు వారిని వెనక్కిపెట్టేస్తారు. శ్రోతలనుండి కూడా గుర్తింపు ఎక్కువ రాదు. మృదంగం, ఘటం బాగా సాధన చేసుకునేవాడిని. ముళ్ళపూడి శ్రీరామమూర్తి గారిని కలుసుకుంటూండే వాడిని. చిన్న కచేరీలైతే మృదంగం, పెద్దదైతే శ్రీరామమూర్తి గారి మృదంగానికి ఘటం వాయించడం ఇలా ఎప్పుడూ ఏవో కచేరీలతో బిజీగానే ఉండేవాడిని. విజయనగరం నుంచి వచ్చానంటే ఆదరణగానే చూసేవారు. కొన్ని సభలకు సంబంధించిన తమిళులు టి.ఎన్. కృష్ణన్ అనే ఆయన మీరు విజయనగరం నుంచి వచ్చారు కదా మొదటి అవకాశం నేనే ఇస్తున్నాను, మా అబ్బాయికి మృదంగం పాఠం చెప్పండి అన్నారు. అతని పేరు గోవింద్. అలాగే నారాయణన్ గారని కాల్టెక్స్‌లో పనిచేసేవారు వారి అబ్బాయి విశ్వనాధ్ కి, మరొక విద్యార్థి మురళి అని ఇప్పుడు బెంగుళూరులో ఉన్నతస్థాయిలో ఉద్యోగం చేసుకుంటున్నాడు, అతనికీ చెప్పాను. మొదటి ఇద్దరు చెన్నైలో మంచిస్థాయి ఉద్యోగాల్లో ఉన్నారు. వాళ్లు ఈరంగంలో స్థిరపడలేదు, ఉద్యోగలకి వెళ్లిపోయారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం చెప్పుకున్నా ఇప్పటికీ కచేరీలకి వాళ్ల నగరాలకి వెళ్లినప్పుడు గురువుగారని ఎంతో భక్తితో రైల్వేస్టేషన్‌లో దిగిన దగ్గర్నుంచి అన్నీ చూసి వాళ్ళిళ్లలో ఉంచుకొని కూడా ఉండి అన్నీ చూస్తారు. తమిళులకి విద్యనేర్పిన గురువుల మీదుండే అభిమానం అలాంటిది. మన వాళ్లకిలేదనికాదు, ఏమైనా వాళ్లతో పోలిస్తే ఒకపాలు తక్కువే. యూనివర్సిటీ ఇంగ్లీష్ ప్రొఫెసర్ ఒకరి అబ్బాయికి నేను మృదంగం చెప్తే ఆయన నాకు ఇంగ్లీష్ చెప్పేవారు. తరువాత కరెస్పాండెన్స్ కోర్సు ద్వారా బి.ఏ. పాసయ్యాను. శ్రీరామమూర్తి గారు ఘటం బాగా ప్రాక్టీస్ చెయ్యమని సలహా ఇచ్చారు. అక్కడ గురువెవరూ దొరకరు. ఎప్పుడైనా ఏ తమిళ విద్వాంసుడి వాద్యమైనా కచేరీలో విన్నా అది ఎంతసేపు బుర్రలో ఉంటుంది. పోనీ కొన్నాళ్లు మద్రాస్‌లో ఉండి నేర్చుకుని వద్దామంటే ఇక్కడివన్నీ వదులుకుని అక్కడికి వెళ్లొచ్చే ఆర్థిక పరిపుష్టి లేదు. మనకి మనమే ఏదో చేయాలని తీవ్రంగా ఆలోచించాను. మృదంగం, ఘటం రెండూ దగ్గర పెట్టుకొని విన్యాసం మృదంగం మీద చెయ్యడం, తిరిగి అదే ధ్వని ఘటం మీద వచ్చేలా ప్రాక్టీసు చెయ్యడం. అలా రీసెర్చ్ చేసినట్లు చేసి స్వయంకృషితో ఘటవాద్యం మీద పట్టు సాధించాను. ఈ విన్యాసం వల్ల ఏ మృదంగ విద్వాంసునితోనైనా

ఇబ్బంది లేకుండా నా వాద్యం కలిసిపోతుంది. ఏ పేరున్న ఇతర తమిళ విద్వాంసులనూ నేను అనుకరిస్తూ బాణీ ఏర్పాటు చేసుకోలేదు. ముళ్లపూడి బాణీ అంటే అది సమగ్రం. మా గురువు గారు వీరభద్రరావు గారు ముళ్ళపూడి లక్ష్మణరావుగారి శిష్యులు కాగా శ్రీరామమూర్తి గారు లక్ష్మణరావుగారి పుత్రులు, విశాఖ మ్యూజిక్ అకాడమీకి ఇప్పుడున్న సెక్రటరీ శ్రీ శ్రీనివాస్ కు ముందు రత్నారావని సెక్రటరీగా ఉండేవారు. సత్యారావు, రత్నారావు ఇద్దరు అన్నదమ్ములు. సత్యారావుగారు మృదంగం వాయించేవారు. వాళ్లకి రత్నాపవర్ ప్రెస్ అని వన్ టౌన్ ఏరియాలో ఉండేది. ఆయన మంచి సంగీతప్రియుడు. చాలా కాలం సెక్రటరీగా ఉన్నారు. ఆయన హయాంలోనే నేను వాయించడం మొదలుపెట్టాను. అప్పట్లో ఎవరికీ ఫోన్లు లేవు. వాళ్లకి ఉండేది. కాబట్టి మేం అంటే ముళ్ళపూడి శ్రీరామమూర్తి గారు, కొమాండూరి కృష్ణమాచారి గారు, నేనూ ఇంకా కొందరు ఆర్టిస్టులు అందరం వాళ్ల ఫోన్ నంబరే ఇచ్చేవాళ్లం ఎవరికైనా. అందువల్ల ఎవరికి ప్రోగ్రాంకి కావాలన్నా ఈ రత్నారావుగారికి ఫోన్ చేసేవారు. మేము రోజూ ఉదయాన్నే 10 గంటలకు అక్కడికి వెళ్లి కాసేపు కూర్చుని వచ్చేవాళ్లం. మళ్లీ సాయంత్రం ఒకసారి. వాళ్లు మాకెవరైనా కచేరీకి కావాలని ఫోన్ చేస్తే ఆ వివరాలు అవీ చెప్పేవారు. ఒక్కోసారి మా తరపున అవతలివాళ్లతో ఆయనే మాట్లాడడం అలా జరుగుతూ ఉండేది. ఇలా చాలా కాలం జరిగింది. తరువాత అందరికీ ఫోన్ సదుపాయాలు వచ్చాయి. ఆరకంగా సాయం చేసినందుకు, మొదట్లో కచేరీలు ఇచ్చి ప్రోత్సహించినందుకూ రత్నారావుగారికి నేను కృతజ్ఞుణ్ణి. తర్వాత సెక్రటరీ శ్రీనివాస్ కూడా నాకు చిన్నప్పటినుంచీ తెలుసు. వాళ్లదీ శ్రీకాకుళమే. అతను కూడా నాకు చాలా అవకాశాలు ఇచ్చాడు. ఆంధ్రా యూనివర్సిటీ వారు సంగీత పాఠశాల ప్రారంభించారు. అప్పటి వైస్ ఛాన్సలర్ శ్రీ ఎమ్.ఆర్. అప్పారావు సంగీత ప్రియులు. పాఠశాల నిర్వహణ విషయంలో ప్రొఫెసర్ రామలింగశాస్త్రి సలహాలు తీసుకునేవారు. రామలింగశాస్త్రి గారు, మా గురువుగారూ స్నేహితులు. ఆయనకి గురువుగారు చెప్పారు, సోమయాజులుకేమైనా అవకాశం ఉంటే చూడమని. అన్ని విభాగాలలో ఉపాధ్యాయులను నియమించారు కాని మృదంగం పోస్టు ఖాళీగానే ఉంది. నన్నా పోస్టులో నియమించేలా చూడాలని శాస్త్రి గారు ఎంతో ప్రయత్నం చేశారు. వెంటనే సాధ్యపడలేదు. కాని తరువాత మొత్తం మీద 1976లో యూనివర్సిటీ స్కూలు ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో మృదంగం ఉపాధ్యాయుడిగా చేరాను. 1975-76లో రాధ-జయలక్ష్మి గార్లకు ఘటం మీద విశాఖ మ్యూజిక్ అకాడమీ వారి కచేరీ వాయించాను. అది ప్రారంభం ఆ సభకు వాయించడం. అప్పటినుంచి 20 సంవత్సరాలు వరుసగా వారికి ప్రతి సంవత్సరం వాయించాను. ఎవరికి ప్రక్క వాద్యం వెయ్యమంటారు మనవారికా మద్రాసువారికా అని అడిగితే వారికే వెయ్యమనేవాడిని. కారణం మనం వాళ్లకేమీ తీసిపోమని నిరూపించడానికే. మన శ్రోతలలోనూ, ఎక్కువగా సభలవారిలోనూ ఆ అభిప్రాయం ఉంది. వారిలో చాలా గొప్ప విద్వాంసులు ఉన్నారు, కానీ అందరూ మనకంటే ప్రజ్ఞావంతులేనంటే ఎలా? అలాగే మనవారిలో ప్రతిభావంతులెందరు లేరూ? మరి వారికి అవకాశం ఎవరు ఇస్తారు? మనవాళ్లు అందుకే మద్రాసు వెళ్లి గుర్తింపు తెచ్చుకోవాలని తపనపడుతూ ఉంటారు. మన కళాకారులకు ప్రతిభ ఉంది, వారికి అంతకుమించి మార్కెటింగ్ సామర్థ్యం ఉంది. విశాఖపట్నంలో మండపాక నాగలక్ష్మికి నాలుగేళ్లు మృదంగం చెప్పాను. సద్గురుచరణ్ తల్లి ఉదయలక్ష్మిగారూ నేనూ సహోద్యోగులం. ఆమె వీణ టీచరు. అతనికి మృదంగం నేర్పమని తీసుకువచ్చారు. మరీ చిన్నవాడు ఆర్నెల్లు పోనీయండి అని చెప్పి ఆ తరువాత మొదలుపెట్టాను. చాలా తెలివైనవాడు. బాగా నేర్చుకునేవాడు. అరే ఈ కుర్రాడికి ఇంకా ముందే మొదలు పెట్టేయవలసిందనిపించింది. వాళ్ల నాన్నగారు రైల్వేలో టికెట్ కలెక్టరుగా పనిచేసేవారు. 1980-87 ప్రాంతాల్లో కచేరీలకు విశాఖపట్నంనుంచే దేశమంతా తిరగవలసి వచ్చేది. నెలకి 20 రోజులపైగా ప్రయాణాలే. ప్రొద్దుట ట్రైన్ దిగితే సాయంత్రం మళ్లీ ఎక్కడమే. ఆ సమయంలో ఆయన రిజర్వేషన్లు చేయించిపెట్టడంలో చేసిన సహాయం మర్చిపోలేను. ఎక్కడికంటే అక్కడికి, చెప్పగానే టికెట్ తెచ్చి చేతిలో పెట్టేవాడు.

ప్రశ్న 7 : మీరు చిట్టిబాబుగారి వీణ కచేరీలలో సుదీర్ఘకాలం ఘటవాద్య సహకారాన్ని అందించారు. ఈరోజుకి కూడ

చిట్టిబాబుగారి వీణ రికార్డులు ఎంతో అభిమానంగా సంగీతప్రియులు వింటూ ఆయనతో మీ అనుబంధాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటారు. చిట్టిబాబుగారితో మీ తొలి పరిచయం ఎప్పుడు ఎలా జరిగింది? ఆ వివరాలు కొంచెం చెప్పండి.

1979లో విశాఖపట్నం భారతి గానసభ ఆధ్వర్యంలో ఈమని శంకరశాస్త్రిగారికి సన్మానం, చిట్టిబాబు గారి కచేరీ వివేకానంద హాల్‌లో. విపరీతమైన జనం. అతికష్టం మీద లోపల ప్రవేశించగలిగాను. గేటు ప్రక్కనే కూర్చున్నాను, అంతకంటే దగ్గరగా వెళ్లగలిగితే పరిస్థితి లేక. రాగం తానం పల్లవి వరకూ కచేరీ వచ్చింది. తాళాలు ఎవరెవరో చేస్తున్నారు కానీ ఏ ఒక్కటి బావుండలేదు. ఆరోజు ఘటం లేదు. గురువాయూర్ దొరై మృదంగం. ఆయన చిట్టిబాబు గారు ఎడంచేత్తో తాళం అందించుకొంటూ ఇబ్బంది పడుతున్నారు. దొరైగారు వైజాగ్ తరచు వస్తూండడం వల్ల నాకు కొంచెం పరిచయం ఉంది. ఆయన తెలుగు మాట్లాడుతారు కూడా. అప్పటికి ఆయన నన్ను చూడడం జరిగింది. దగ్గరకు రమ్మని సంజ్ఞ చేశారు. దాంతో మధ్యలో కూర్చున్నవాళ్లు దారిచ్చారు. ఆర్టిస్టుల ఎదురుగా కూర్చుని తాళం వేశాను. చిట్టిబాబుగారు ఎవరని అడిగితే దొరైగారు మెల్లగా ఏదో చెప్పారు. నా తాళానికి తిరుగుండదు కదా. పైగా వాళ్లు ప్రత్యేకంగా అడిగితే వేస్తున్నానేమో మరీ శ్రద్ధగా వేశాను. తని ఆవర్తనానికి కూడా వెయ్యమన్నారు, వేశాను. చిట్టిబాబు గారు సంతోషించారు. ఇదంతా శంకరశాస్త్రిగారూ చూస్తున్నారు. కచేరీ అయిపోయాక శంకరశాస్త్రి చిట్టిబాబు గారిని అడిగారు ఎవరి అబ్బాయని. అదే నేనూ ఇప్పుడే చూస్తున్నానన్నారాయన. అక్కడున్న మిగతావారు నా గురించి విజయనగరం నుంచి వచ్చాడు, ఘటం వాయిస్తాడు అని చెప్పి వారిద్దరికీ నా గురించి పరిచయం చేశారు. చిట్టిబాబు గారూ అలాగా ఘటమైతే నేను అవకాశం ఇస్తాను అన్నారు. శంకరశాస్త్రిగారు నువ్వైతే ఇవ్వగలవు అలాచెయ్యి అన్నారు. ఇదంతా చూస్తున్న నా పరిచయస్తులూ వాళ్లూ నన్నాకాశానికెత్తేశారు. అలాంటి మహావిద్వాంసుల దృష్టిలో పడ్డావు నీదశ తిరిగిపోతుందని.

మద్రాసు నుంచి వచ్చినవాళ్లందరూ ఇలాగే చెప్పారు, అక్కడికి వెళ్లాక మర్చిపోతారు అని నేనన్నాను నా స్నేహితులతో. వీణకు మృదంగం తోపాటు ఘటం ప్రక్కవాద్యంగా ఉపయోగించడం చిట్టిబాబు గారే మొదలుపెట్టారు. అంతకు ముందు మృదంగం, వైలెన్ ల సహకారంతో వాయించేవారు. చిట్టిబాబుగారి ప్రయోగం జనరంజకంగా ఉండడంతో అందరూ ఘటం కూడా చేర్చుకుని కచేరీలు చేస్తున్నారు. ఇదంతా అయిన ఒక నెలకి చిట్టిబాబు గారి దగ్గరనుంచి ఒక ఉత్తరం వచ్చింది. ఫలానా రోజు ఢిల్లీలో కచేరీ వాయించాలి అని. నాకు అర్థం కావడం కోసం చాలా వివరంగా నీకు వీలవుతుందా, అయితే నువ్వు వైజాగ్‌లో ఈ ట్రైన్ ఇన్ని గంటలకు ఎక్కాలి, అది ఢిల్లీ ఇన్ని గంటలకు చేరుతుంది, ఈ నంబరుకు ఫోన్ చెయ్యి వాళ్లు వచ్చి నిన్ను రిసీవ్ చేసుకుంటారు, ఫోన్ మాట్లాడడానికి అర్ధరూపాయి నాణేలు దగ్గరుంచుకో... ఇలా వ్రాశారు. నేనంతకుముందు విజయనగరం వైజగ్ మధ్య తప్ప దూరాలెప్పుడూ రైల్లో వెళ్లలేదు. కాకినాడ, రాజమండ్రి లాంటి ఊళ్లన్నింటికి బస్సులో వెళ్లడమే అలవాటు. ఢిల్లీ ప్రయాణం అంటే ఎన్ని జతలు బట్టలు తీసుకెళ్లాలో కూడా తెలియదు. అలాగే ఏదో సర్దుకొని బయలుదేరాను. నా దగ్గర ఒక్కటే ఘటం ఉంది. అదేమిటో కాని అది ఏ శ్రుతికైనా సరిపోతుంది. అదే తీసుకుని వెళ్లాను. ట్రెయిన్ లో కూడా వేరే భాషలు తెలియకపోవడంతో చాలా ఇబ్బంది పడ్డాను. అందులో పరిచయం అయిన తెలుగువారే కొందరు అక్కడ దిగేక ఫోన్ చేసి మాట్లాడి సహాయం చేశారు. చిట్టిబాబుగారు తాము అప్పుడే ఫ్లైట్ దిగామని అక్కడే ఉండమని చెప్పి రిసీవ్ చేసుకున్నారు. నాకు ఒక తమిళుల ఇంట్లో బస ఏర్పాటు చేశారు. కచేరీకి వెళ్లే ముందు ఎందుకో బయటకు వెళ్తే చొక్కా మీద ఏదో మరకైంది. చెప్పాను కదా, ఎక్కువ బట్టలు తీసుకుని వెళ్లలేదని. ఆ షర్టే తడిపి ఆరబెట్టుకుని వెళ్లాలి. అది పూర్తిగా ఆరేలోపే నన్ను కచేరీకి తీసుకుని వెళ్లవలసినవారు వచ్చేశారు. అలాగే తడిపొడిగా ఉన్న బట్టలు, అదికూడా ప్యాంటూ షర్ట్‌లో వెళ్లాను. కచేరీ అశోకా హోటల్ లో. నాకక్కడ తివాచీలు, లైటింగు అన్నీ చూస్తే చాలా గందరగోళంగా అనిపించింది ఎప్పుడూ అలాంటివి చూడక. కమలాకరరావు గారు మృదంగం. శ్రుతి చూస్తే ఆయనది నాదీ ఎక్కడా కలవడం

లేదు. కమలాకరరావు గారు చిట్టిబాబు గారితో మన శ్రుతులతో ఏదో అడ్జస్ట్ అయిపోదాంలే అన్నట్లున్నారు. ఆయనేం వాయించారో నాకు తెలియదు. నేనేం వాయించానో ఆయనకి తెలియదు. మొత్తం మీద నా వైపునుంచి కచేరీ ఫెయిల్యూర్. లోపలికెళ్లాక చిట్టిబాబు గారు చాలా కోప్పడిపోయారు. నిన్నెప్పుడూ వేసుకోను, ఆ బట్టలేమిటి ప్యాంట్, షర్టుతో కూర్చుంటావా ఆ మాత్రం తెలియదా అంటూ. మొత్తం మీద చిట్టిబాబు గారితో మొదటి కచేరీ అలాంటి చేదు అనుభవాన్నిచ్చింది. ఢిల్లీలో ఇంకో రెండు రోజులున్నాను. భాషరాక చాలా ఇబ్బందులు పడ్డాను. నిజానికి అంతకు ముందే చిట్టిబాబుగారి లండన్ పర్యటనకి ఆయనకి అలవాటుగా వచ్చే ఘటం కళాకారుడు వీలుకాదంటే నన్ను పిలుద్దామనుకున్నారట. కానీ చివరి నిమిషంలో అతను వచ్చేశాడు. కమలాకరరావుగారు చెప్పారట, అతను వైజగ్ దాటి ఎప్పుడూ వెళ్లకపోవడం వల్ల కొత్తచోట అడ్జష్టు కాలేకపోయాడు, మరోసారి అవకాశం ఇచ్చిచూడు అని. తరువాత చిట్టిబాబుగారి కచేరీ విశాఖపట్నంలో పెడుతున్నారని తెలిసి ఆ సభ సెక్రటరీని ఒకసారి ఆయనతో ఫోన్లో చెప్పండి ఆ అబ్బాయి మీకు వాయించాలని సరదాపడుతున్నాడని అంటూ రిక్వెష్టు చేసాను. అబ్బెబ్బే ఆయన ఎవరి మాటా వినరండి నేను చెప్పనంటాడాయన. మొత్తంమీద బతిమాలగా బతిమాలగా ఆయన చిట్టిబాబుగారికి చెప్పాడు ఫోన్లో. ఆయన సరేనన్నారు. మృదంగం కమలాకరరావుగారే. ఆయన కూడా ఈసారి ఛాన్సు పాడుచేసుకోవద్దని నాకు సమాచారం ఇచ్చారు. ఈసారి నేను కూడా చాలా జాగ్రత్తగా ఉన్నాను. అదికాక ఇది వైజాగ్ లో అవడంతో హాలునిండా నా స్నేహితులు తెలుసున్నవాళ్లూ చప్పట్లతో మంచి ప్రోత్సాహం ఇచ్చారు. నేను కూడా ఏమి బెరుకులేకుండా ధైర్యంగా వాయించాను. కచేరీ సక్సెస్. చిట్టిబాబుగారు కూడా గ్రహించారు. భయం వల్లనే ఢిల్లీలో సరిగా వాయించలేకపోయానని. హోటల్లో అయిన పెళ్లిళ్లలో వాయించినా సభలలో సరేసరి ఎక్కడైనా లుంగీ వేసుకునే వాయించాలని ఆయన అప్పుడు చెప్పారు. ఆరోజు ప్రారంభం 15 సంవత్సరాలు ఆయనతో వరుసగా ఎన్ని కచేరీలు దేశవిదేశాలలో చేశామో లెఖ్ఖేలేదు. మేం వెళ్లని ఊరు లేదు ఎక్కని వేదిక లేదు, పాల్గొనని సంగీతసభ లేదంటే అతిశయోక్తి కాదు. మంచి బ్యాగు బట్టలు కొనుక్కున్నాను, ఘటాలు మంచివిలేనంటే ఆయనే బెంగుళూరు నుంచి మంజునాథ్ అని రేడియో స్టాఫ్ ఆర్టిస్టు ఉండేవాడు అతని ద్వారా తెప్పించారు. ఇలా చిట్టిబాబుగారికి నేను వాయించడం నా జీవితగతిని మార్చేసింది. నాలుగైదు కచేరీలు చిట్టిబాబు గారికి కమలాకరరావు గారు మృదంగం, నేను ఘటం వాయించాక 1980లో గుంటూరులో గురువుగారు కాట్రావులపల్లి వీరభద్రరావు గారు, నేనూ వాయించడం జరిగింది. చిట్టిబాబు గారు గురువుగారితో వాయించడం అదే మొదటిసారి. ఆయనకు గురువుగారి వాద్యం బాగా నచ్చింది. ఆ తరువాత మాటల సందర్భంగా నేను వారి శిష్యుడినేనని చెప్పాను. అయితే మరీ బావుంది, గురుశిష్యులతో కలిసి వాయించడం అని ఆ తరువాత ఎక్కువ మమ్మల్నే సహకార వాద్యాలుగా వేసుకునేవారు. 1980 నుండి 1994 వరకూ ఎన్నో కచేరీలు చేశాం. చిట్టిబాబు గారికి సహకారవాద్యం వాయించడం మొదలుపెట్టాక నాపట్ల శ్రోతలలో, ముఖ్యంగా సంగీతసభల వారిలో చాలా ఆదరణ గౌరవం పెరగడం గమనించాను. ఎక్కువ పారితోషికం, ఎక్కువ కచేరీలు, ఎక్కువ ఆదరణ, ఎక్కువ జనం అన్నీ చిట్టిబాబు గారితో కలిసి వాయించడం మొదలైన తరువాత చూశాను.

ప్రశ్న 8 : మీరు సీనియర్ విద్వాంసులకు సహకారవాద్యం అందించిన మరువలేని ప్రదర్శనలు గురించిన జ్ఞాపకాలు తెలియజేయండి.

కోట సచ్చిదానంద శాస్త్రి గారు హరికథలను జనం చోటు చాలక చెట్టుమీద కూర్చుని కూడా చూసేవారని విన్నాం.

రాజమండ్రి హిందూ సమాజంలో జరిగిన చిట్టిబాబు గారితో నేను వాయించిన కచేరీలో చుట్టుపక్కల ఇళ్ల గోడలమీద కూర్చుని చూశారు. తరువాత రోజుల్లో ఇతరుల కచేరీలలో తక్కువ సంఖ్యలో శ్రోతల ముందు వాయించడానికి నేను అలవాటుపడ్డం కష్టమైంది. మరొక మర్చిపోలేని కచేరీ ప్రశిద్ధ తబలా విద్వాంసులు అల్లారఖా తమ తండ్రిగారి ఉత్సవం చేసిన సందర్భంగా చిట్టిబాబు గారు చేసిన కచేరీ. ఆరోజు ఆయన ఎంత అద్భుతంగా వాయించారంటే చెప్పడానికి మాటలు చాలవు. రాత్రి 9

గంటలకు మొదలైనది 2.30, 3 గంటల వరకూ సాగింది. మహామహులు రవిశంకర్, అల్లారఖా, జాకిర్ హుస్సేన్, శివకుమార్ శర్మ, పర్వీన్ సుల్తానా వంటివారు ముందువరుసలో, ఇతర విద్వాంసులు వెనుక వరుసలలో కూర్చున్నారు. రికార్డింగ్ కూడా చాలా బాగా చేశారు. లతామంగేష్కర్ తండ్రి దీనానాథ్ మంగేష్కర్ గారి ఫెస్టివల్‌లో హైదరాబాద్ రవీంద్రభారతిలో వాయించాము. ఆవిడ దగ్గరకు వచ్చి బావుంది బాబూ అంటూ దండ చేతికిచ్చారు. అపర సరస్వతి ఆమె. ఆ అనుభూతి మర్చిపోలేను. 1979-80 లలో మైలాపూర్ ఫైన్ ఆర్ట్స్ మద్రాస్‌లో మ్యూజిక్ ఫెస్టివల్ కార్యక్రమం వాయించాం. అది ఆకాశవాణిలో లైవ్ ప్రసారం ఇచ్చారు కూడా. మొట్టమొదటి సంగీత సమ్మేళన్ ఢిల్లీలో. ఆ తరువాత రేడియో, టీవీలలో ఇలా ఎన్నో ఎన్నెన్నో వరుస చైన్ ప్రోగ్రాంలు వాయించాము. వాటన్నిటిలో తిరువయ్యార్‌లో చిట్టబాబు గారితో చేసిన కచేరీ గురించి ముఖ్యంగా చెప్పాలి. ఆరాధనోత్సవాలలో శనివారం కచేరీ ఆకాశవాణి జాతీయ కార్యక్రమంగా ప్రసారం చేస్తారు. ఆ అవకాశం తెలుగు వారిలో మాకూ, నేదునూరి కృష్ణమూర్తి గారికి వచ్చిందనుకుంటా. ఆయన కూడా మేము చేసిన తరువాతే చేశారు. ఆకాశవాణి చీఫ్ ప్రొడ్యూసర్ జ్ఞానస్కంథన్ చిట్టిబాబు గారికి ఫోన్ చేసి తిరువయ్యార్‌లో కచ్చేరీ చెయ్యాలని కోరుతూ ప్రక్కవాద్యాలు అక్కడివారినే వేస్తాం అని చెప్పారు. వాళ్లకెపుడూ అక్కడివాళ్లకి అవకాశం ఇవ్వాలనే ఉంటుంది కదా. చిట్టిబాబు గారు లేదు మావాళ్లైతేనే నేను కచేరీ చేస్తాను అని ఫోన్ పెట్టేశారు. ఈ అవకాశం ఆయనకి ప్రథమమే. మేము అక్కడే ఉన్నాం, మా ఎదురుగానే ఫోన్లో మాట్లాడినది. మా గురించి మీరు కచేరీ వదలుకోవడం ఎందుకు, వాళ్లడిగినట్లు ఒప్పేసుకోండన్నాము. లేదు ఆయనే వస్తాడు చూస్తూండండన్నారు. 10 నిముషాలలో నిజంగా ఆయనే వచ్చారు. ఆయనకి ఢిల్లీ నుంచి ఆదేశాలు వచ్చాయి, చిట్టిబాబు గారిదే పెట్టమని, ఈసారికి వేసిన వాళ్లతో వాయించెయ్యండి, తర్వాత మీవాళ్లతో వాయిద్దురుగాని అన్నారాయన. ఈసారికి వేరేవాళ్ల కచేరీ పెట్టుకోండి నేను వాయించనన్నారు చిట్టిబాబు గారు. మొత్తానికి వాళ్లు దిగిరాక తప్పలేదు, గురువుగారూ నేనే ప్రక్కవాద్యం వాయించాం. నేను ఘంటాపథంగా చెప్పగలను చిట్టిబాబు కాక వేరే ఆర్టిస్టు ఎవరైనా అయిఉంటే ప్రక్కవాద్యాల గురించి అలాంటి అవకాశం వదలుకోరు.

ఆయన కాబట్టి అలా నిలబడ్డారు. మాకు తిరువయ్యార్ నేషనల్ ప్రోగ్రామ్ వాయించిన ఘనత దక్కింది కేవలం చిట్టిబాబు గారి వల్లే. ఆయన మమ్మల్నెంత ఆదరణగా చూసేవారు అనడానికి ఇది ఒక ఉదాహరణ. ఈమధ్యలో నాకొక ఘటం ఉద్యోగం పోస్ట్ వచ్చింది ఆయన వద్దన్నారు. వేరేవాళ్లకి ఇచ్చారు. అతనూ జాయిన్ అవలేదు. అనవసరంగా ఎవరికీ కాకుండా పోయింది. చిట్టిబాబు గారు అయ్యో నిన్ననవసరంగా వెళ్లద్దన్నానని బాధపడ్డారు. 1975 సెప్టెంబరులో శ్రీరామ సమాజం గణపతి నవరాత్రి కచేరీలలో వాయించడానికి కాకినాడ వెళ్లి మునుగంటి శ్రీరామమూర్తి గారింటికి వెళ్లాను. బెల్లు కొడితే ఒకాయన వచ్చి తలుపుతీశారు. నాపేరు నేమాని సోమయాజులు, సాయంత్రం కచేరీలో ఘటం వాయించడానికి వచ్చానన్నారు. మీరేనా, ఇంకా సోమయాజులు గారంటే అంత ఎత్తు, చెవులకి కుండలాలు అవీ ఉంటాయనుకున్నాను రండి రండని ఆహ్వానించారు. ఆయనే శ్రీరామమూర్తి గారు. ఆయనను నేను చూడడం అదే మొదటిసారి. కచేరీ పద్మనాభ టాకీస్ ప్రక్కన ఉన్న అన్నదాన సమాజంలో జరిగింది. మృదంగం చింతలపూడి త్రిమూర్తి గారని కోలంక వెంకట్రాజు గారి సీనియర్ శిష్యులు. ఇలా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రముఖ విద్వాంసులందరితో కలిసి వాయించాను. వెంకట్రాజు గారి గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఆయన మా తరం విద్వాంసులకి పితామహుడు లాంటి వారు. వైజాగ్ రేడియో స్టేషన్‌లో వాయించడానికి వచ్చారు. బయట కచేరీలకి వెళ్లడం మానేశారు అప్పటికే. రేడియలో గంట కచేరీయే అయినా పెద్దవారవడం వల్ల ప్రక్కన ఎవరైనా సపోర్టు వాయించడానికి కావాలని, ఇదిగో ఈ అబ్బాయిని వెయ్యండి అని నన్ను వెయ్యమన్నారు. శంకరశాస్త్రిగారి వీణ. నేను ఘటం వాయించాను. ఇప్పటికీ ఆ రికార్డు ఉంది. మహాదేవు రాధాకృష్ణంరాజు గారితో టాటానగర్ వెళ్లి వాయించాను. 1976లో రేడియోలో లయవిన్యాసం మొదటిసారి వాయించాను.

ఉదయం తెలుగు వార్తల తరువాత ఇచ్చేవారు. విజయవాడలో రికార్డు చేసేవారు. జీవితంలో మొదటిసారి రేడియోలో మన ప్రోగ్రాం వస్తోందని కనపడ్డవాళ్లందరికీ ఇరుగుపొరుగువాళ్లకి మాకు పాలుపోసేవాడితో సహా అందరికీ వినమని చెప్పాను. మొదటిసారి మనపేరు రేడియోలో వినిపిస్తోందంటే అంత సరదా. తరువాత తరవాత అది మామూలైపోతుంది. దండమూడి రామ్మోహనరావుగరప్పుడు డ్యూటీలో ఉన్నారు. చాలా బాగా వాయించారని మెచ్చుకున్నారు. తరువాత ఒకసారి ఆయన మరో లయవిన్యాసం ప్రత్యేకంగా రూపొందించి నన్ను వాయించడానికి పిలిపించారు. రామమోహనరావు గారు మృదంగం, నేను ఘటం, భూసురపల్లి ఆదిశేషయ్యగారు కంజిరా, ఈమని రాఘవయ్యగారు డోలు వాయించాము. ఆ రికార్డు ఇప్పటికీ ఉందని విన్నాను. అదొకటి ఒక హైలైట్. రాజమండ్రిలో బుగ్గా పాపయ్య శాస్త్రిగారి నిర్వహణలో జరిగే త్యాగరాజ నారాయణదాస సేవాసమితి కార్యక్రమాల్లో ప్రతి సంవత్సరం పిలిచేవారు. చిట్టిబాబు, ఎమ్మెస్ బాలసుబ్రహ్మణ్యశర్మ గార్ల కచేరీలకి వాయించాను. శర్మగారి కచేరీకి దండమూడి గారు మృదంగం, నేను ఘటం వాయించాము. ఆ కార్యక్రమం ఒప్పుకునేటప్పుడు రామ్మోహనరావుగారు నాకు ఘటం వేస్తే సోమయాజులు గారినే వెయ్యండి అని ఉత్తరం వ్రాశారట. పాపయ్యశాస్త్రిగారు నాకావిషయం చెప్పి నన్ను మెచ్చుకున్నారు. ఆ విషయం స్టేజి మీద కూడా చెప్పారు. 1979లో విజయనగరం ఫ్రెండ్స్ ఫైన్స్ ఆర్ట్స్ ఏర్పాటు చేసిన నేదునూరి గారి కచేరీలో తిరుపార్కడల్ వీరరాఘవన్, పాల్ఘాట్ రఘు గార్లతోనూ, విజయనగరంలోనే ఎమ్మెస్ గోపాలకృష్ణన్‌కు కారైక్కుడి మణితో పాటు ఘటం వాయించాను.అలాగే విశాఖ మ్యూజిక్ అకాడమీలో 8,10 సంవత్సరాల పిల్లలుగా కుమరేష్ గణేష్ లు చేసిన వైలెన్ కచేరీకి మృదంగం వాయించాను. వాళ్లద్దరికీ ఆంధ్రప్రదేశ్ లోనే మొదటి ప్రోగ్రాం అది. సరస్వతీ గానసభ కాకినాడ లో దసరా గానసభలలో చాలా పర్యాయాలు వాయించాను. 1980 దశకంలో గాయత్రి వీణ కచేరీకి మృదంగం వాయించడంతో ఆ అనుబంధం ప్రారంభమైంది. అమలాపురం సభలలో చాలా గొప్ప కచేరీలు మధురై సోమసుందరం, పాల్ఘాట్ కేవీ నారాయణస్వామి, చిట్టిబాబు, రమణి, జేసుదాస్ గార్లకు ఘటం సహకారాన్ని అందించాను. అక్కడ మధురై సోమసుందరం గారి కచేరీలోనే యల్లా వెంకటేశ్వరరావు గారితో వాయించడం ఆరంభం. అది తరువాత చాలా కాలం కొనసాగింది. ఓలేటి వెంకటేశ్వర్లుగారి టీవి నేషనల్ ప్రోగ్రామ్ కు ఎల్లా వెంకటేశ్వరరావు మృదంగం, నేను ఘటం సహకారం అందించాము. మేండలిన్ శ్రీనివాస్ తో, డికె జయరామన్ గారితో కూడా ఇద్దరమూ వాయించాము. హైదరాబాద్ లో టి.ఎన్ కృష్ణన్ వైలెన్ కచేరీకి, బాలమురళీకృష్ణగారికి కూడా నేనూ, ఎల్లా వెంకటేశ్వరరావుగారూ సహకారం అందించాము. మండా సుధారాణి 'షట్కాలపల్లవి' పాడి పలువురు విద్వాంసుల ప్రశంసలు పొందారు. ఆ అంశం గాయకులకే కాదు, తాళవాద్యాలవారికీ పరీక్షే. 1987లో విజయనగరంలో మొదటిసారి, తరువాత విశాఖపట్నం, చెన్నైలలోనూ నేను ఆమె గాత్రానికి మృదంగ సహకారాన్ని అందించాను. కచేరీలకి కాక సంగీతం రికార్డింగులలో కూడా వాయించాను. కొన్ని సినిమాలలో వాయించాను కానీ ఆ వాతావరణం నచ్చక ముఖ్యంగా సమయం వృధా అవడం అవీ చూసి ఇక కొనసాగించలేదు. చిట్టిబాబుగారితో గురువుగారు, నేను ప్రక్కవాద్యాలుగా ఆస్ట్రేలియా వెళ్లాము. అల్లా గురుశిష్యులు విదేశీ కచేరీలకు సహకరించడం ఒక రికార్డ్. 1987లో చిట్టిబాబుగారితోనే మస్కట్, బహరెన్, రష్యా వెళ్లాము. రష్యాలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిసెర్చ్ వారు నిర్వహించిన ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో కచేరీ ఇచ్చాము. ఆ రష్యా పర్యటనలో ఉన్న సమయంలోనే నాకు ఆకాశవాణి వారు ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇచ్చారు. నేను తిరిగి వచ్చే వరకు సమయం ఇచ్చి తరువాత విధులలో చేర్చుకున్నారు. ఉత్తరాంధ్ర సంగీత విద్వాంసుల్లో విదేశీ ప్రదర్శనల్లో పాల్గొన్న మొదటివాణ్ణి నేనే. ఉత్తరాదిలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సవాయి గంధర్వ ఫెస్టివల్ పూనాలో జరుగుతుంది. అందులో చిట్టిబాబుగారితో పాటు కచేరీ చెయ్యడం నాకు లభించిన గొప్ప అవకాలలో ఒకటి. మరో చెప్పుకోతగ్గ సందర్భం బాలమురళీకృష్ణ గారికి ముళ్లపూడి శ్రీరామమూర్తిగారితోపాటు బరోడా, ఆహమ్మదాబాద్, ముంబై

నగరాలలో వాయించడం. ప్రత్యేకత ఏమిటంటే ఆ పర్యటనలో నేను కంజిర వాయించాను. కలకాలం గుర్తుండిపోయే మరో విశిష్టమైన కచేరీ 1987, 90 ల మధ్య మైసూర్ మహారాజావారి దర్బార్ హాల్ లో చిట్టిబాబుగారితో చేసినది. పూర్వం రోజుల్లోనే వేరే పరికరాల (మైకులవంటివి) అవసరం లేకుండా రాజుగారు వేదికపై నుండి మాట్లాడితే సభాసదులకు వినిపించేటటువంటి సాంకేతికతతో ఆహాలు నిర్మాణం జరిగిందట. ఆప్రకారం మైకులు లేకుండా జరిగిన ఆ కచేరీ నాలుగైదు వేలమంది పట్టే ఆ హాలు నిండిపోగా బయట ఓపెన్ ఏరియాలో కూర్చుని విని ఆస్వాదించారు. అంటే ఎంత శ్రద్ధగా విని ఉంటారో ఊహించుకోండి. అంతకుమించి వేరే ఏమి కావాలి కళాకారులకు? అలాగే అక్కడ లభించిన ఆదర సత్కారాలు కూడా మరువలేనివి. సద్గురు శివానందమూర్తిగారి ఆధ్వర్యంలో జరిగే ఆంధ్రా మ్యూజిక్ అకాడమీ వారి కార్యక్రమాల్లో చాలాసార్లు మృదంగ ఘట వాద్యాలు వాయించాను. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో వారి వార్షిక సంగీత కార్యక్రమాల్లో ఈసారి జలతరంగం కచేరీ చేశాను. ఇల్లా ఎన్నో హైలైట్ కచేరీలకు వాయించాను. చిట్టిబాబు గారి వీణావాదనంతో విడుదలైన 'సంగీతా' వారి మూడు నాలుగు రికార్డులు 'వెడ్డింగ్ బెల్స్', 50 వీణలతో ఇచ్చిన 'టెంపుల్ బెల్స్' వంటివాటికి ఘటం వాయించాను. శ్రీరంగం గోపాలరత్నం గారి 'అన్నమాచార్య కీర్తనలు' రికార్డుకు ఘటం, హైదరాబాద్ బ్రదర్స్ వారిచ్చిన రెండు అన్నమాచార్య కీర్తనల రికార్డులలో ఒకదాన్లో మృదంగం, రెండవదాన్లో ఘటం వాయించాను.

(తరువాయి వచ్చేసంచికలో)

**మృదంగ, ఘట, జల తరంగ వాద్య విద్వాంసులు శ్రీ నేమాని సోమయాజులు గారి సంగీత యానంలో కొన్నిముఖ్య ఘట్టాలు**














# అపర వాల్మీకి శ్రీ త్యాగరాజు

-శ్రీ కొణికి సత్యనారాయణరావు

త్యాగరాజు గొప్ప సంగీత విద్వాంసుడే గాక గొప్ప వేదాంతి. అఖండ రామభక్తుడు. వాల్మీకి రామాయణంలోని అనేక ఘట్టాలను, మృదు మధురమైన తెలుగు భాషలో రచించి కీర్తనలలో, పొందు పరిచాడు. అందుకే ఆయనను, శ్రీ వాలాజీ పేట వెంకటరమణ భాగవతార్ (స్వామి వారి శిష్యుడు, గొప్ప సంగీతజ్ఞుడు) తన గుర్వాష్టకములో అపర వాల్మీకిగా వర్ణించాడు. **"మృదుగిరావల్మీక జన్మామునిః"** అన్నాడు. ఈ క్రింది కీర్తన పరిశీలించండి.

**హరికాంభోజిరాగము - ఆదితాళము.**

**పల్లవి :** ఉండేది రాముడొకడు
ఊరక చెడి పోకె మనసా

**అనుపల్లవి :** చండ మార్తాండ మధ్య
మండలమున చెలంగుచు

**చరణం :** తామసాది గుణరహితుడు
ధర్మాత్ముడు సర్వ సముడు
క్షేమకరుడు త్యాగరాజు
చిత్త హితుడు జగమునిండి

----

**కీర్తన భావము :** మనసా! జగత్తులో, పిపీలికాది బ్రహ్మ పర్యంతం నిండి యున్నవాడు రాముడొక్కడే. ఈ రాముడు, సూర్యునికి వెలుగు ప్రసాదించిన వాడు. రజోగుణము, తమోగుణము లేనివాడు. అనగా సాత్వికుడని భావము. ధర్మబుద్ధి కలవాడు. అన్ని భూతములయందు సమానమైన బుద్ధికలవాడు. అందరికీ క్షేమం చేసేవాడు. త్యాగరాజుకు హితం చేసేవాడు.

**విశేషాంశములు :- "ఏకమేవాద్వితీయం బ్రహ్మ", "రామ ఏవ పరంబ్రహ్మ"** అనే మహావాక్యాలు, పరమాత్మ యొక్కడే; ఆయన అద్వితీయుడు అని చాటి చెప్పినయ్. **"సర్వ దేవ నమస్కారం కేశవం ప్రతిగచ్ఛతి"** అని వేద వాక్యము. నీవు ఏ దేవుణ్ణి ఉద్దేశించి నమస్కరించినా, అది కేశవునికే చెందుతుంది అని చెప్పింది. ఇదే భావాన్ని "బ్రహ్మ యొక్కటే పరబ్రహ్మ మొక్కటే" అని అన్నమాచార్యులు, "అంతా రామమయం, ఈ జగమంతా రామమయం" అని భద్రాచల రామదాసు వ్యక్తీకరించారు. ఈ వేద వాక్యాలను "ఉండేది రాముడొకడు" అన్ని సులభ శైలిలో పాడాడు.

పై కీర్తన యొక్క అనుపల్లవిలో "చండ మార్తాండ మధ్య మండలమున చెలంగుచు" అన్నాడు. త్యాగరాజు. అనగా సూర్యునికి ప్రకాశాన్ని వెలుగును యిచ్చే వాడు రాముడే.

**"ధ్యేయస్సదా సవితృమండల మధ్యవర్తీ**
**నారాయణ స్సరసిజాసన సన్నివిష్టః"**

అనే శ్లోకార్థాన్ని బట్టి, సూర్యమండల మధ్యభాగమున పరమాత్మ తామరపుష్పం మీద వేంచేసి సూర్యునికి తేజస్సును ప్రసాదించాడు. ఈ శ్లోకాన్నే త్యాగరాజు, తన కీర్తన అనుపల్లవిలో పొందపరిచాడు.

ఆ రకంగా సూర్యునిపై అభిమానం ఏర్పడ్డది రామునికి. అందుకే రాముడు సూర్యవంశంలో ఆవిర్భవించినట్లు వ్యాఖ్యాతలు చమత్కరించారు.

రాముడు **"తామసాదిగుణ రహితుడు"** అన్నాడు త్యాగరాజు. ఈ భావం వాల్మీకి రామాయణంలోని **"ఆత్మవాన్ జిత క్రోధో, ఆత్మాజీవే ధృతాదేహే"** అను శ్లోకపాదములలోనిది. అనగా రాముడు క్రోధము జయించినవాడు, ధైర్యము గలవాడు. క్రోధ శబ్దముకామాదుల ఉపలక్షణముగాన, **"తామసాదిగుణ రహితుడు"** అనుట సమంజసము. రాముణ్ణి **"ధర్మాత్ముడు"** అనే కీర్తించటంలో, వాల్మీకి రామాయణంలోని **"ధర్మజ్ఞశ్చ, కృతజ్ఞశ్చ, సత్యవాక్యో ధృఢవ్రతః"** అనే శ్లోక భావాన్ని గ్రహించాడు. అనగా రాముడు, ఏది ధర్మమో ఏది అధర్మమో అను విషయములు బాగా తెలిసినవాడు. శరణాగత రక్షణాది ధర్మములు.సత్య వాక్య పరిపాలన తెలిసిన, అపర ధర్మదేవత.

కీర్తన యొక్క చరణంలో రాముణ్ణి **"సర్వసముడు"** అని కీర్తించాడు త్యాగరాజు. వాల్మీకి రామాయణంలో" సర్వభూతేషు

కోహితః" అను శ్లోకభావము యిదే. అనగా అపరాధులను, నిరపరాధులను సమభావంతో చూచేవాడు. భగవద్గీతలో, భక్తి యోగంలోని **"అద్వేష్టాసర్వభూతానాం"** అనే శ్లోకం గూడా, సర్వప్రాణుల యందు ద్వేషము లేకుండుటనే ప్రతిపాదించింది. యిదే భావాన్ని త్యాగరాజు తన కీర్తనలో **"సర్వసముడు"** అనే చిన్న, సులభమైన, మాటలో వర్ణించాడు.

పై కీర్తనలో త్యాగరాజు రాముణ్ణి **"క్షేమకరుడు"** అని కీర్తించాడు. వాల్మీకి తన రామాయణంలో **"జీవలోకస్య రక్షితా"** అని కీర్తించాడు. అనగా రాముడు తన వారినే గాక అందర్నీ రక్షించి, అందరికి మేలు చేసేవాడు. భగవంతుడు, తన భక్తుడెవడయినా అక్రమ మార్గంలో పయనించి, కామాదులకు దాసుడైనచో, వాడిని శిక్షించి, దోషరహితుని గావించి చివరకు తన సాయుజ్యాన్ని ప్రసాదిస్తాడు. యిది ఎట్లననగా, ఒక డాక్టరు, రోగిని రక్షించుటకై, ఆపరేషన్ చేసి బాధిస్తాడు. నిజానికి రోగిని బాధించడం డాక్టరు యొక్క అభిమతంగాదు. రోగిని రక్షించుటకే డాక్టరు ఆపరేషన్ చేసి బాధిస్తాడు. భగవంతుడు శాపం పెట్టుట గూడా అనుగ్రహించుటకే యని తెలియనగును. **"శాపం అనుగ్రహకారణం"** యని ఆర్యోక్తి.

ఈ రీతిగా పరిశీలించినచో, త్యాగరాజు అపర వాల్మీకి యనియు, వాల్మీకి తిరిగి త్యాగరాజుగా జనియించి, తన శ్లోకములను కీర్తన రూపంలో రచించిగానం చేసినట్లు భావించనగును.

పై కీర్తన **"హరికాంభోజి"** రాగములో కీర్తించబడ్డది. అనగా హరికి ప్రియమైన రాగము. సంగీతంలో ఇది 28వ మేళకర్త.జనక రాగము. సప్తస్వర, సంపూర్ణ గమక, వరీక, రక్తిరాగము. రిషభ, గాంధార, మధ్యమ, దైవత, నిషాదములు, రాగచ్ఛాయా స్వరములు. ఎల్లవేళల పాడదగిన రాగము.

అట్టి రామచంద్రమూర్తి పై భక్తి కుదరటం మాటలు గాదు. ఎటువంటి వారికి రామభక్తి అబ్బుతుందో, ఎటువంటి వారికి రామభక్తి అబ్బదో వివరించాడు. ఈ క్రింది కీర్తనలో త్యాగరాజు.

**శహనరాగం - ఆదితాళం**

**పల్లవి :** ఊరకయే గల్గునా రామభక్తి?

**అనుపల్లవి :** సారెకును సంసారమున జొచ్చి
సారమని యెంచు వారి మనసున.

**చరణం :** ఆలుసుతులు చుట్టాలు వరస - ధ
నాలు కాయ ఫలాలు కనక - ధ
నాలు గల విభవాలను గని - యస్థి
రాలను భాగ్యశాలులకు గాక.

2. మంచివారిని పొడగాంచి సంతతము - సే
వించి మనవి యాలకించి యాదరి - సా
ధించి సర్వము హరియంచు దెలిసి - భా
వించి మదిని పూజించు వారికి గాక

3. రాజసగుణ యుక్త పూజల నొనరించక
యజ సన్నుత! త్యాగరాజుని జిహ్వ పై
రాజిల్లు వరమంత్ర రాజమును, సదా
జపించు మహారాజులకు గాక

**కీర్తన భావము :** రామభక్తి కుదరటం అంటే మాటలుగాదు. నిరంతరం సంసార విషయాల్లో నిమగ్నమై పోయి, సంసారం చేయడమే జీవిత సర్వస్వంగా భావించే వారికి రామభక్తి కుదరదు. అయితే ఎలాంటి వారికి రామభక్తి కుదురుతుంది? భార్య, బిడ్డలు, ధన కనక వస్తు వాహనాలు ఐహిక సంపదలు - అస్థిరములని తెలుసుకొన్న వారికే రామభక్తి కుదురుతుంది. మంచివారిని ఎంచుకొని, వారిని సేవించి, వారి పట్ల భక్తి భావంతో, తరుణోపాయం తెలుసుకొన్న వారికి రామభక్తి లభిస్తుంది. రాజస, తామస గుణ యుక్తపూజలుగాకుండా సాత్విక భక్తితో స్వామిని ఆరాధించే వారికి త్యాగరాజు నిరంతరం జపించే రామతారక మంత్రాన్ని జపించే మహనీయ మూర్తులకు రామభక్తి అబ్బుతుంది.

**విశేష వివరణము:** "అడవులకు వెళ్ళి తపస్సు చేసినా, గంగాది నదులలో స్నానమాడినా, తీర్థయాత్రలు చేసినా భగవంతుని పై భక్తి కుదరటం నిజంగాదు. నీ ప్రయత్నానికి తోడు భగవత్కటాక్షము కూడా ఉండాలి" అంటాడు ప్రహ్లాదుడు. నిరంతరం సంసార విషయాలలోనే సతమతమవుతూ, విషయ వాంఛలు వీడలేక, చచ్చుచు మరలపుట్టుచు, (పునరపి జననం, పునరపి మరణం యని) సంసార బంధములు వీడలేని వారికి హరిభక్తి కుదురుట చాల కష్టము ఈ భావాన్ని పోతనామాత్యులు శ్రీ మద్భాగతములలో ప్రహ్లాదుని చే యిలా పలికించాడు.

పద్యం:

**అచ్చపు చీకటింబడి గృహవ్రతులై విషయ ప్రవిష్టులై**
**చచ్చుచు, పుట్టుచున్ మరల జ్వరిత చర్వణులైన వారికిం**
**జెచ్చెర బుట్టునే యొరులు సెప్పిననైన, నిజేచ్ఛనైన, నే**
**మిచ్చిన నైన, గానలకు నేగిననైన హరిప్రబోధముల్.**

**భావము:** కామ, క్రోధాది విషయ వాంఛలయందు దగుల్గొని కుటుంబ పోషణమే జీవిత ధ్యేయంగా భావించి, అజ్ఞానాంధ కారములో తిరుగాడు చుండేవారికి, యితరుల బోధవల్ల గాని, స్వయంకృషి వల్లగాని హరి భక్తి కుదరదు.

"భక్తి విషయే ప్రహ్లాద ఏవ; స్వయం" యని త్యాగరాజును భక్తి విషయంలో అపర ప్రహ్లాదుడిగా కీర్తించారు.

పై కీర్తన యందలి రాగము పేరు "శహన". ఇది 28 వ మేళకర్త (జనకరాగము) యగుహరి కాంభోజి రాగ జన్యము. ఉపాంగరాగము. వక్రసంపూర్ణరాగము.

**మూర్ఛన :** సరిగమపమధనిస; (ఆరోహణ)

సనిదపమగమరిగరిస (అవరోహణ)

ఈ 'శహన' రాగం సంగీత కచేరీలలో రాగం, తానం, పల్లవి నెరవు, స్వరకల్పన, మనోధర్మంగా పాడుటకు అవకాశం కలదు. కరుణ, శాంతం, భక్తి రసప్రాధాన్యం గల రాగం. దీనిని కొందరు 'సహన' అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా శ్లోకంలోను, రాగ మాలికలోను పాడుటకు బాగుంటుంది. త్వరగా సంగీతానుభూతి కల్గిస్తుంది. శ్రోతలకు పరిచయం గల రాగమగుటచే, రాగ ప్రారంభం నుండి శ్రోతలు పరవసిస్తారు

**(భాండారం నుండి వారి జ్ఞాపకంగా పునర్ముద్రణ)**

---

**సంగీత విద్వాంసులు, రచయిత, సంగీత సభా కార్యకర్త భగవత్ భక్తులు, శ్రీరామగానసభ కార్యదర్శి శ్రీ కొణికి సత్యనారాయణరావుగారు ది. 27.01.2022 న పరమ పదించారు. వారి కుటుంబానికి గానకళ తమ సానుభూతిని తెలియచేస్తున్నది.**

---

# నాదసుధ , కాకినాడ వారి 22వ వార్షికోత్సవం

**ది.27.2.2022 ఆదివారం నాడు కాకినాడలో జరిగింది. ఈ సందర్భంగా సంగీతవిదుషి గాయని శ్రీమతి మండా విజయకుమారిచే రచింపబడిన 'దేవి కృతిమంజరి' పుస్తక ఆవిష్కరణ స్వామి కృష్ణానంద వారిచే జరిగింది. సభకు గానకళ సంపాదకులు శ్రీ మునుగంటి వెంకట్రావు అధ్యక్షత వహించగా సంగీత విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి,విద్వాన్ శ్రీ ఆకొండి శ్రీనివాసరాజారావు, విద్వాన్ శ్రీ విష్ణుభట్లశ్రీరామచంద్రమూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేసి పుస్తక సమీక్షచేసారు. అనంతరం జరిగిన డా॥శ్రీమతి శేషులతా విశ్వనాథ్ హైదరాబాదు వారి గాత్ర సంగీత సభకు కుమారి విష్ణుభొట్ల గాయత్రి శివాని – హైదరాబాదు వయోలిన్ పై, శ్రీ పెరవలి జయభాస్కర్ – హైదరాబాదు మృదంగంపై చక్కని సహకారం అందచేసారు. ఈ కార్యక్రమం నాదసుధ సంగీత ఆధ్యాత్మిక సంస్థ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్షప్రసారం జరిగింది.**



# MUSIC THERAPY

The goal of this paper presentation is for vexing physical and mental ailments and objective is to serve the nobel cause of health of humanity.

## OBSERVATION - EXPERIMENTAL

I had the previlige of intensive discussion and coaching from the great vidwans,who gave concerts in Sri Thayagaraja Sangeetha Sabha (started in 1959) Ananthapur.

with the blessings and guidence of the great music legend “GanaGandhrva” Rev. M.Balamuralikrishna sir, I started research on Music Therapy.

## MY INTUTION & INSIGHTS

**INTRODUCTION**:

Five elements i.e., “Pancha Bhootas” play highly critiacal role in Nature. Vayu(Air) amongst them is mosy critical.

1. **Sound** (Dhwani): we cannot tolerate sound. We term blast of bomb,gas cylinder,lightening etc., as sounds. our ears can not tolerate high decibels of sound.

2**. NOISE** (Sabdam): In general we term as Sabdam what we can tolerate the Human Speech and braying of animals.

3**.TONE** (Nadam): It is subtle sound- sound of flowing nstreams of wavelets in water falls .Waves of sea are all heard subtly, delivers very high pleasentness to the sense of mind.

**Explanation:** Melodic unit of Nada transforms in to Swara and a Tune transfigures to note and composition of ‘Geeta ‘ and Keerthanam(Song).

Articulation in Music changes in a Swara & Note, the outcome will become diffrent Ragas.

## CREATION DID COMMENCE WITH MUSIC & DANCE

Life starts with Vayu in the Pancha Bhoota (Five Elements)when seed of offspring falls in the mother’swomb.

Earth and Space are not seen.Water and food are provided to the mother.

Child cries comming out of Mother”s womb.It does not disgust like sound of crying.Infant's cry is Nada like the effects of chanting,enchanting truely to all of those who listen to it.Joy permeats the hearts of every listner.It enthrals the mind.Child's cry gives goose bumps.

The Nada permeates the hearts of every listner.It is not only the evolved humans, but also the

creatures like cukkoo,cobra ,peacock feel the Nada experience its effects and express ,exhibits the joy.

Nada is embedded in our utterences of words.Thus the music is born when we develop theroy out of nada of just born baby's cry. Therefore creation begins with Nada i.e., Music.

**Second Action of the Child :** In child naturally legs, hands lips and eye movements commence.Root cause for Dance are these movements.Theory of dance has developed when the bodily movements and variety of bodily postures wre codified.Along with Music ,Dance Naturally follows instantaneously.If the music comes first,Dance comes behind it.Therefore we can consciously describe Music & Dance as Twins.

Theerfore creation commences only with Music and Dance.All these actions lead to the creatio of Dance and Music forms and development of theory and its practice.

MUSIC & DANCE FORMS ARE UNIVERSAL AND UNIFORMAL.
OTHER FACTORS ARE REGIONAL AND OPTIONAL.

## Nadam (Music):

Is said to be of three kinds in general.
1. Lilting (Lulling).
2. Thrilling
3. Enthraling

**1.Lilting :** Liliting means that is felt voice or tune gentle,rise and fall in a way pleasing to listen and it creates sedation.A. child slips to sleep un aware when the mother sings lullabies.This is inflence of Lull by Nada.

in karnataka music Compositions like "Uyyala Loogavayya'',Jo Achyuthananda JoJo" deliverence is well known.Listing it captures the senses of mind of one kind and unconsciously slip in to sedative sleep.

**2.Thrilling :** Thrilling means exciting and pulsating.

Karnataka Melodies in compositions like Raghuvamsa Sudha in Kadana khutuhala raga .Music creates excitement and pulsations.

**3.Enthraling:** Enthraling means capturing and holding one's total attention and fascinating melodies like **"Nannu Palimpa Nadachi Vachithiva"** ( Mohana Ragam) of Sri Thyagaraja krithi,can be observed.

These tunes create feelings of great comfort in the senses of mind. These remain enchanting lots of people suffer insomnia -sleeplesness or distrubed ,inadequate sleep of restlessness.

It is required melodies of thrills in day time and the nights in melodies of lull. To those insomniacs , a therapautic music advise is that of lying on the bed lsiten to recording of Lilting Melodies keeping the player on. Sensitive Nada enters automatically your body through your ears.

whether you like or not ,whether you listen it or not the Nada penetrating your body and it works beneficially.

We have learnt that in nature Nada is manifested through Vayu. We can not see air directly. We can see elements of earth -space-fire and water. We can only experience air by touch in nature.

Air brings varied smells carrying them with it. We cannot see the fragranceif jasmine and also the foul smells, which is felt great by sebses of mind.

What is the relationship between vayu and health of body?

When the pure air enters all the five instruments of action Karmendriyas ,panchendriyas ,the entire body gets its influence.

As the smell of the fragrance depicts well being the obnoxious smell enters the body one can see,feel illness.

we consume either tonics or tablets for the health of our body. It is true that through them all the organs are restored to order and health.

Instead of heavy substance in take if we inhale vayu taking into the body it acts like tonic,this means that the influence of vayu on the body is Transformative.

We have learnt that there are differences in breathing.It is like fragrance of Jasmine ,Rose etc and foul smell of droping insect worm and animal.So taking inside the body ,the Nada through air definitely it is greatly influencial.

## My Observation-Investigation-Treament for Diseases

Among the diseases blood pressure (Hypertension) is the most dangerous.It is well known that many health disasters are caused by this .By medication high fluctuation in sugar levels is brought under control.Blood pressure fluctuations remains as threat to life. It creates impending danger to the life in minutes.

it is also well known to every body that tension is the main cause and reason for the onset of B.P. From the time of higher evoluation in human knowledge ,tension naturally arise due to problems.It can be noticed even at young age. B.P. is not noticed when the thoughts in the mind are tensions free. Tension,stress is not felt when sense of mind is at peace and in a joyful state.

## TAMBURA IS PLUCKED FOUR STRINGED INSTRUMENT.

1. Tambura Nada and its inner resonance Nada ,Sound waves frequencies act as palliative medicine relieving stress or pain without dealing with the cause condition on the brain ,mind. Consciousness and are of the nature of distressing the mind,the state of calmness enables concentration focused attention.

when you retire for sleep in the night play the recorded tambura Nadam in pendrive or in cellphone at mimimum valume.The Nadam vibrations are thusegistered in the brain to create the sense of rest.

## TRAILS ON MUSIC THERAPY FOR ORTHOPEDIC IMPAIRMENT

Raga chikitsa is very effective in the treatment of Orthopedic impairment like knee pain is the most common musculoskeletal complaint.Inflammation is the body’s physiologic response to

an injury. If the injury and subsequent inflammation is not resolved.Inflammation can become a chronic issue. The cycle can be broken by controlling the substances that cause inflamation and by limiting further injury to the tissue.It is commonly used pain relievers and anti inflammatory drugs play a role in the treatment of knee pain.

Osteoarthritis, commonly known as wear and tear orthritis , is acondition in which the natural cushioning between joints -cartilage -wears away.When this happen the bones of the joints rub more closely against one another with less shock obsorbing bebefits od cartilage.The primary goals for treating osteoarthirities of the knee ia are to releive the pai and return mobility which may include arthroplasty or joint replacement surgery.

In the year 2015 I started experiencing pain in my knee.Orthopedic surgeon had diagnosed it as Osteoarthritis and suggested joint replacement surgery.I decided to undergo trail of music thrapy Raga Chikitsa for home remedy.I had consulted Rev. Bala Murali Sir. He advised a trail of some Melakartha Ragasa of Sangeetham for its known therapeutic values.

I stared the trail with some Melakartha Ragas like Sankarabharanam,Kalyani etc.The trail was done with units of 5 to 7 hours of listning to (prefarabley)instrumental melodies of Ragas. This trail extended to few months.Part of this I started the trail on the units of Raga " Kharahara Priya'' and its Janya Raga " Madhyamavathi " - "Poorna Shadja " -"Brindavani"- ''Sri ragam" - ''Kapi'' - "Abheri ".

The trail lasted for 3 to 4 months and I noticed improvement of anto inflammative condition.

The out come of the trail was I experienced that Orthopadic pains, inflammation totally disappeared. Pain in the forelegs in particular.

**SIDDANTHAM -CONCLUSION**

1. Reaserch Scholors have confirmed 72 are Melakartha Ragams in classical Music.

2. They determined that swaras and sthayi in pratices are of SA-RI-GA-PA-DA-NI Seven Swaras. All the planets in the cosmos will be in one boundary only.

3. Sound waves of Ragas -Melodies of Madyaavathi,Poornashadja, Brindavani, Sri ragam,Kapi,Abheri contain Medicines and tonic for curing orthopedic pains.

4. Variety of nada will be in each of the Ragas in a group,even if these are invisible,their effects are there through Vayu.

5. Perfectly tuned and played Tamubura emit nada is palliative ,delvering tranqulity and calm ness in the mind that prevents B.P.

6. Therefore Indian Classical Music Therapeutic Experiments are beneficial with no side effects beyond doubts.

**NOTE :** You will be amazed and amused to know that because of my continuous listing of variety of Music since I was four years old age.I am yet to experience Headache -Stomochache-Acidity -Indigestion-Cough in my 83 years old age.

As a music yhrtapist for he benefit of patients suffering from orthopadic problems, I wish to conduct ,Medical Camp on music Therapy presenting the written text and the recorded device of the melodies of the Ragams mentioned.

**C.N.Gnaneshwar Rao Vutharker**
Founder - Sri Thyagaraja Sangeetha Sabha
ANANTHAPUR
Cell : 9441445262, Whatsapp 986607685,9490188575

**DEDICATED TO:**
My Rev .Father Sri C.N.Narayan Rao Vutharkar garu.
Rev.Sri Mangalampalli Balamuralikrishna garu.
TheHon'ble Members of SriThagaraja sangeetha sabha

**I Profously Thank**
Sangeetha Vidwan Dr. Komanduri Sheshadri garu ;Sri S.Madhavamuni Rao S/o Sri Sandhyavandanam Srinivasa Rao garu for spiritedly endorsing research &report.
Sri Mugi Radhakrishna ,Rasika,Funder STS Sabha ,the source of inspiration.
Sri Gemini babu for providing music records.

## విశాఖ శంకరమఠంలో హరికథా వారోత్సవం

కంచికామకోటిపీఠ స్వాములవారు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారి జయంతి సందర్భంగా 21 ఫిబ్రవరి నుండి 27 వరకు7 రోజులు శ్రీ ముప్పవరపు వెంకటసింహాచల శాస్త్రి భాగవతార్ గారిచే హరికథాగానం జరిగింది. ఇందు జగద్గురు ఆదిశంకరాచార్య చరిత్ర, శ్రీ త్యాగరాజ చరిత్ర, శ్రీ ముత్తుస్వామి దీక్షిత చరిత్ర, శ్రీరామదాసు చరిత్ర, శ్రీ శ్యామశాస్త్రి చరిత్ర, శ్రీ భక్తపోతన చరిత్ర మరియు చివరిరోజు శ్రీ ఆదిభట్ల నారాయణదాసు గారి రచన 'సీతాకళ్యాణం' హరికథాగానంతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. శ్రీ పాలపర్తి నాగేశ్వరరావు, శ్రీ కె.అనిల్ వయోలిన్, మృదంగ వాద్య సహకారం అందించారు. శంకరమఠ నిర్వాహకులు కళాకారులను నుండి ఘనంగా సత్కరించారు. విశేషంగా అధిక సంఖ్యలో శ్రోతలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.







ది.3.3.2022 న విశాఖ శ్రీ విజయత్యాగరాజ సంగీత సభలో శ్రీమతి వి.తులసీవిశ్వనాథ్ గాత్ర సంగీత సభ. శ్రీ ఎమ్.సత్యనారాయణ శర్మ – వయోలిన్ శ్రీ ఎస్.సుబ్రహ్మణ్యం – మృదంగం, శ్రీ ఎమ్.సూర్యప్రసాదరావు – ఘటం.